


AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక




సంపుటి : 02 సంచిక : 257, ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, వెల రూ. 2 రూ/ బుధవారం 25-09-2024 సెల్ : 9441626873 , 8333857773

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## బద్లాపూర్ రేపిస్ట్ ఎన్‌కౌంటర్..

తప్పించుకునే ప్రయత్నంలో పోలీసుల చేతిలో హతం

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బద్లాపూర్ లైంగికదాడి ఘటన



బద్లాపూర్ అత్యాచార నిందితుడు అక్షయ్ షిండే (24) పోలీసుల కాల్పుల్లో మిగతా..2లో

## వక్ఫ్ జేపీసీకి 1.2 కోట్ల మెయిల్స్

విశేష స్పందన వచ్చింది: రిజిజు

బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీకి ఏకంగా 1.2 కోట్ల ఈ మెయిల్స్ వచ్చాయని వెల్లడించారు. మిగతా..2లో



## యువతను జిహాద్‌కు సిద్ధం చేస్తున్న సంస్థపై కేసు

11 చోట్ల ఎన్ఐఏ దాడులు

ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిషేధించబడిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ సంస్థపై జాతీయ దర్యాప్తు సంస్థ కీలక చర్యలు తీసుకుంది. మిగతా..2లో



## వైవీ సుబ్బారెడ్డి విచాణకు
# హాజరు కావాల్సిందే

ప్రకాశ్ రాజ్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దు

తిరుమల లడ్డూ అపవిత్రం అయిందంటే చాలా ఆవేదన కలుగుతోందన్న పవన్

భూమన తిరుమలలో హైడ్రామా చేశారని విమర్శ

పొన్నవోలు మదమెక్కి మాట్లాడారని మండిపాటు

ప్రాయశ్చిత్త దీక్ష.. ఇంద్రకీలాద్రి ఆలయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుద్ధి కార్యక్రమం

శ్రీవారి లడ్డూ కల్తీ ఘటన నేపథ్యంలో పవన్ ప్రాయశ్చిత్త దీక్ష

కనకదుర్గ ఆలయం మెట్లు కడిగి, పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టిన జనసేనాని

తిరుమలలో అక్టోబర్ 1న ప్రాయశ్చిత్త దీక్ష విరమణ



సనాతన ధర్మం జోలికి రావద్దంటూ వైసీపీ నేతలను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోందని చెప్పారు. వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి నిన్న తిరుమలలో హైడ్రామా చేశారని దుయ్యబట్టారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గగుడిలో ఆలయ మెట్లను ఈరోజు మిగతా..2లో

## టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని చంపేశారనే అనుమానం కలుగుతోంది




వేరీజ్?.. ధర్మారెడ్డి..
వివేకా తరహాలో చంపేశారా?

ధర్మారెడ్డి ఎక్కడున్నా బయటకు రావాలన్న బుద్దా వెంకన్న

పొన్నవోలు నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపాటు

ఆలయాలను అపవిత్రం చేయాలని జగన్ యత్నించారని మండిపాటు

## పవన్‌కు ఆ నమ్మకం ఉందా?
## సనాతన ధర్మం మీద ఈ ఉపన్యాసాలేంటి?



బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి తప్పు జరిగితే సరిదిద్దాలి. అంతేగానీ విషయాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరించకూడదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పోతిన వెంకట మహేష్ చురకలు అంటించారు.

గుంటూరు: బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి తప్పు జరిగితే సరిదిద్దాలి. అంతేగానీ విషయాన్ని పక్కదారి పట్టించేలా వ్యవహరించకూడదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు పోతిన వెంకట మహేష్ చురకలు అంటించారు. మంగళవారం ఉదయం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ పాయింట్ నుంచి ఆయన మీడియాతో మాట్లాడారు. లడ్డూలో కల్తీ జరగలేదని స్వయంగా మంత్రి నారా లోకేష్ ట్వీట్ చేశారు. నెయ్యి ట్యాంకర్లను మిగతా..2లో

## రెండ్రోజుల్లో ఆ రైతులకు ఎకరాకు
# రూ.10 వేలు అందిస్తాం



- వరద ప్రభావిత ప్రాంతాల్లో రేవంత్ రెడ్డి పర్యటించారన్న మంత్రి
- రైతులను ఆదుకోవడానికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తామన్న మంత్రి
- రెండు రోజుల్లో తొలి విడతగా ఈ మొత్తం ఇస్తామన్న పొంగులేటి

వరద ప్రభావిత ప్రాంతాల్లోని రైతులకు ఎకరాకు రూ.10 వేలు అందిస్తామని, వీటిని మరో రెండ్రోజుల్లో ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలకు ప్రజలు అల్లాడిపోయారన్నారు. పంట నీట మునిగి రైతులు నష్టపోయారన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం రేవంత్ రెడ్డి మిగతా..2లో

## జగన్.. తిరుమల
# ఎందుకు వెళ్లావు?

హిందూ సంప్రదాయాలపై నమ్మకంలేనపుడు సీఎం హోదాలో జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు.

తిరుమలలో డిక్లరేషన్ ఎందుకు ఇవ్వలే జగన్

గతంలో జగన్ తిరుమల పర్యటనను ప్రస్తావిస్తూ.. హిందూవేతరులు శ్రీవారి దర్శనానికి వెళ్లినపుడు ముందుగా డిక్లరేషన్ ఇవ్వడం సంప్రదాయమని, అందరూ దానిని పాటిస్తారని గుర్తుచేశారు.

సంప్రదాయాలపై నమ్మకం ఉంటే డిక్లరేషన్ ఇవ్వాల్సిందని వ్యాఖ్య

శ్రీవారి భక్తుల మనోభావాలను కించపరిచారంటూ మండిపాటు

హిందూ సంప్రదాయాలపై నమ్మకంలేనపుడు సీఎం హోదాలో జగన్ తిరుమలకు ఎందుకు వెళ్లినట్లు అంటూ ఏపీ సీఎం చంద్రబాబు ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. గతంలో జగన్ తిరుమల పర్యటనను ప్రస్తావిస్తూ.. హిందూవేతరులు శ్రీవారి దర్శనానికి వెళ్లినపుడు ముందుగా డిక్లరేషన్ ఇవ్వడం సంప్రదాయమని, అందరూ దానిని పాటిస్తారని గుర్తుచేశారు. అయితే, క్రిస్టియన్ అయిన జగన్ మాత్రం డిక్లరేషన్ ఇవ్వకుండానే శ్రీవారిని దర్శించుకున్నాడని మండిపడ్డారు. శ్రీవారి భక్తుల మనోభావాలను కించపరిచారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో దేవాలయాల్లో జరిగిన ఘటనల పట్ల జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారని అన్నారు. "వెంకటేశ్వర స్వామిపై నమ్మకం ఉన్న అన్యమతస్థులు కూడా తిరుమలకు వెళ్లొచ్చు. అయితే, ముందుగా శ్రీవారిపై నమ్మకం ఉందని డిక్లరేషన్ ఇవ్వాలి. అన్యమతస్థులు మిగతా..2లో



## యూనివర్సిటీల నుంచి బయటకొచ్చే ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలి



- విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి శాఖలపై మంత్రి లోకేశ్ సమీక్ష
- వర్సిటీల ప్రమాణాలు పెంచాలని సూచన
- ప్రతి వర్సిటీకి లక్ష్యాలను నిర్దేశించాలని స్పష్టీకరణ
- జాబ్ క్యాలెండర్ సిద్ధం చేయాలని ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ లోని యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలలు, ఉన్నత విద్యాసంస్థల నుంచి చదువు పూర్తి చేసుకొని బయటకు వచ్చేసరికి ప్రతి విద్యార్థికి ఉద్యోగం సిద్ధంగా ఉండాలని, ఇందుకు తగ్గట్లుగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి కరిక్యులమ్ లో మార్పులు చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి మిగతా..2లో

## చొరబాటుదారులపై అమిత్ షా వ్యాఖ్యలు

- కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది.
- బంగ్లాదేశ్ సోమవారం ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపింది.
- అమిత్ షా.. బంగ్లా జాతీయులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత విచారకరమని పేర్కొంది.



ఢాకా: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ తీవ్ర అభ్యంతరం మిగతా..2లో

## తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారు



తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు.

తిరుమల లడ్డూ వివాదం పై ఆయన స్పందించారు.

తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. తిరుమల లడ్డూ వివాదం పై ఆయన స్పందించారు. నెయ్యి కల్తీ ఘటనపై మిగతా..2లో

## కాంగ్రెస్ నేతలు
# నన్ను అభినందిస్తున్నారు

ఈ ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడేదెప్పుడు?.. కాంగ్రెస్ సర్కారు వైద్యవిద్య ప్రవేశాలు చేసేదెప్పుడు?

అమృత్ కుంభకోణం బయటపెట్టినందుకు మెసేజ్‌లు వస్తున్నాయి

'అమృత్'అంశంలో రేవంత్‌రెడ్డి, బీజేపీ కుమ్మక్కు బయటపడింది

సునీతా లక్ష్మారెడ్డి ఇంటిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

'ఎక్స్'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్: కారు గుర్తుపై గెలిచిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. దీంతో బీఆర్ఎస్ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాలపై ఆ పార్టీ దృష్టి పెట్టింది. ఈ క్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలకు మాజీ మంత్రి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నుంచి పిలుపొచ్చింది. కాసేపట్లో తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నేతలతో ఆయన భేటీ కానున్నారు. అరికెపూడి గాంధీ పార్టీ మారిన నేపథ్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంపై మిగతా..2లో

# రెండ్రోజుల్లో ఆ రైతులకు ఎకరాకు రూ.10 వేలు అందిస్తాం

పర్యటించారని గుర్తు చేశారు. రైతులను ఆదుకోవడానికి ఎకరాకు రూ.10 వేలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని, వాటిని త్వరలో ఇస్తామన్నారు.కేంద్ర బృందం పరిశీలించి వెళ్లిందని, కానీ ఇప్పటి వరకు ఒక్క రూపాయి రాలేదన్నారు. రైతులకు పంట నష్టపరిహారంగా మొదటి విడతలో రూ.10 వేలు ఇస్తామన్నారు. తాము రైతులను ఆదుకోవడానికి చూస్తున్నామని, కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమ చూపిందని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరుతో నాటి ప్రభుత్వ పెద్దలు లక్షల కోట్లు దోచుకున్నారన్నారు. రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు.అమృత్ పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కేటీఆర్ చేసిన ఆరోపణల్లో ఏమాత్రం నిజం లేదన్నారు. నిరూపించేందుకు తాను సిద్ధమని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసమే పని చేస్తోందన్నారు. తెలంగాణలో తమ ప్రభుత్వం ఏర్పడగానే కూలగొట్టాలని బీఆర్ఎస్ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. త్వరలో స్మార్ట్ కార్డులు ఇస్తామని, అవి ఉంటేనే సన్నబియ్యం ఇస్తామన్నారు. ఖరీఫ్ పంట నుంచి సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు.

# తిరుమల శ్రీవారిని అప్రతిష్ఠపాలు చేస్తున్నారు

ఒక్కొక్కరు ఒక్కో మాట ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. లడ్డూ తయారీలో వాడిన నెయ్యి కల్తీ జరిగిందని రిపోర్ట్ వచ్చాక రెండు నెలలు ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. చంద్రబాబు హయాంలో వచ్చిన నెయ్యి కల్తీ జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో 18 సార్లు నెయ్యి ట్యాంకర్లు వెనక్కి పంపామని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలు పాటించామనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. లడ్డూ తయారీకి వాడిన నెయ్యి కల్తీ జరిగితే విచారణ జరిపి నిందితులను శిక్షించాలని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు.

# చొరబాటుదారులపై అమిత్ షా వ్యాఖ్యలు

వ్యక్తం చేసింది. బంగ్లాదేశ్ సోమవారం ఆయన వ్యాఖ్యలపై నిరసన తెలిపింది. అమిత్ షా.. బంగ్లా జాతీయులపై చేసిన వ్యాఖ్యలు అత్యంత విచారకరమని పేర్కొంది. ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషనర్‌కు బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తమ నిరసన పత్రాన్ని అందజేశారు. ఇక.. అమిత్ చేసిన వ్యాఖ్యలు తీవ్రమైన బాధ, విచారాన్ని కలిగించాయని అందులో పేర్కొన్నారు.ఈ సందర్భంగా పొరుగు దేశంపై అభ్యంతరకరమైన, ఆమోదయోగ్యం కాని వ్యాఖ్యలు చేయకుండా తమ రాజకీయ నేతలను హెచ్చరించాలని బంగ్లాదేశ్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి.. పొరుగు దేశం జాతీయులకు ఇలా వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేయటం ఇరు దేశాల స్నేహపూర్వక పరస్పర గౌరవం, అవగాహన స్ఫూర్తిని దెబ్బతీస్తాయని పేర్కొంది.ఇటీవల జార?ండ్ కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటించిన బంగ్లాదేశ్ జాతీయులపై కీలక వ్యాఖ్యలు చేశారు. జార?ండ్ ప్రజలు బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తే.. జార?ండ్‌లోకి అక్రమంగా చొరబడిన ప్రతీ బంగ్లాదేశ్ చొరబాటుదారుడిని తలకిందులుగా వేలాడదీసి మరీ గుణపాఠం చెబుతామని అన్నారు. ఈ వ్యాఖ్యలపై బంగ్లాదేశ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది.

# పవన్‌కు ఆ నమ్మకం ఉందా? సనాతన ధర్మం మీద ఈ ఉపన్యాసాలేంటి?

వెనక్కి పంపామని ఆయన ప్రకటించారు. ఇక.. అసలు పవన్ కల్యాణ్ ఏం మాట్లాడుతున్నారో అర్థం కాలేదు. అసలు ఆయనకు సనాతన ధర్మం మీద, హిందూ దేవుళ్ల మీద మీకు నమ్మకం ఉందా?.గొడ్డు మాంసం తినొచ్చని ఒకసారి పవనే అంటారు. అలాంటిది సనాతన ధర్మం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం ఏంటి?. పవన్ చేస్తున్నది ప్రాయశ్చిత దీక్ష కాదని.. రాజకీయ దీక్ష అని ఎద్దేవా చేశారు. టీటీడీ దేవాలయాలకు వెళ్లలేని పవన్..సనాతన ధర్మం గురించి మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందని మహేష? అన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్న వ్యక్తి తప్పు జరిగితే సరిదిద్దాలని, పవన్ మాత్రం మత విశ్వాసాలు అడ్డుపెట్టుకుని విద్వేషాలు రెచ్చగొడుతున్నారని పోతిన మహేష్ మండిపడ్డారు.పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలనుకుంటే చేయొచ్చు. అసలు ఆ దీక్ష ఎందుకు చేస్తారో ఆయనకుకు తెలుసా?. తప్పును క్షమించమని చేస్తారు. జానీ మాస్టర్ ఓ మైనర్‌పై అఘాయిత్యం చేసినందుకు పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నందుకు.. పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. రాష్ట్రంలో దాడులు కొనసాగుతున్నందుకు.. పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. మీ ఎమ్మెల్యే పంతం నానాజీ ఓ దళిత వైద్యుడిపై దాడి చేసినందుకు ప్రాయశ్చితంగా దీక్ష చేయాలి. చంద్రబాబు తప్పు చేసినందుకు పవన్ ప్రాయశ్చిత దీక్ష చేయాలి. హిందువుల మనోభావాలతో ఆటలాడితే వెంకటేశ్వరస్వామి చూస్తూ ఊరుకోరు అని మహేష్ అన్నారు.

# బద్లాపూర్ రేపిస్ట్ ఎన్‌కౌంటర్..



మృతి చెందాడు. మహారాష్ట్రలోని థానే జిల్లా బద్లాపూర్‌లోని ఓ పాఠశాలలో నర్సరీ చదువుకుంటున్న నాలుగేళ్లున్న ఇద్దరు చిన్నారులపై అదే స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నఅక్షయ్ షిండే అత్యాచారానికి పాల్పడ్డినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఈ కేసులో అరెస్ట్ అయిన అక్షయ్‌ను అతడి నుంచి విడిపోయిన రెండో భార్య పెట్టిన కేసులో విచారించేందుకు జైలు నుంచి తీసుకెళ్తుండగా పోలీసుల నుంచి తప్పించుకునే క్రమంలో వారి తూటాలకు బలయ్యాడు.పోలీసుల కథనం ప్రకారం.. తనపై అసహజ లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ షిండేపై గతవారం ఆయన రెండో భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధింపులకు గురిచేసినట్టు ఆరోపించింది. ఈ కేసులో అతడిని ప్రశ్నించేందుకు నిన్న సాయంత్రం 5.30 గంటల సమయంలో తలోజా జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకున్నారు. అక్కడి నుంచి పదిమంది పోలీసుల భద్రతతో బద్లాపూర్‌కు తీసుకెళ్తుండగా ముంబ్రా బైపాస్ వద్ద వ్యానులో ఉన్న పోలీసు నుంచి తుపాకి లాక్కుని కాల్పులు ప్రారంభించాడు. ఓ ఏఎస్సై కాలులోకి బులెట్లు దూసుకెళ్లాయి. దీంతో అప్రమత్తమైన మరో పోలీసు నిందితుడిపై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో నిందితుడితోపాటు పోలీసులు కూడా గాయపడ్డారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అక్షయ్ ను ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు. పోలీసు కాల్పుల్లో నిందితుడు మృతి చెందినట్టు మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ నిర్ధారించారు.

# వక్ఫ్ జేపీసీకి 1.2 కోట్ల మెయిల్స్



పుణె: వక్ఫ్ (సవరణ) బిల్లు-2024పై ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని పార్లమెంటరీ వ్యవహారాలు, మైనార్టీ శాఖల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీకి ఏకంగా 1.2 కోట్ల ఈ మెయిల్స్ వచ్చాయని వెల్లడించారు. 75,000 మంది తమ వాదనలకు మద్దతుగా డాక్యుమెంట్లను కూడా సమర్పించారని తెలిపారు. బిల్లు సమర్థకులు, వ్యతిరేకులు ఇందులో ఉన్నారన్నారు. వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లును ఈ ఏడాది ఆగస్టు 8న లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో జేపీసీకి పంపిన విషయం తెలిసిందే. బిల్లుపై అసత్య ప్రచారం చేస్తున్నారని, ముస్లింల ఆస్తులను ప్రభుత్వం లాగేసుకుంటుందని దుష్ప్రచారం చేస్తున్నారని రిజిజు మండిపడ్డారు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణ సక్రమంగా జరగాలనేదే ఈ బిల్లు ఉద్దేశమన్నారు.

# కాంగ్రెస్ నేతలు నన్ను అభినందిస్తున్నారు



బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతంపై కేటీఆర్ దిశానిర్దేశం చేయనున్నారు. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాల్లో క్యాడర్‌ను కాపాడుకునే పనిలో బీఆర్ఎస్ పడింది. కొత్త నాయకత్వాన్ని తయారు చేయటంపై బీఆర్ఎస్ కసరత్తు ప్రారంభించింది. ఈ నేపథ్యంలో వరస సమావేశాలను కేటీఆర్ నిర్వహించనున్నారు. అమృత్ టెండర్లలో రేవంత్‌రెడ్డి మోసాన్ని బయటపెట్టినందుకు కొందరు సీనియర్ కాంగ్రెస్ నేతల నుంచి తనకు అభినందన సందేశాలు వచ్చినట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కానీ రేవంత్‌రెడ్డి అక్రమాలపై బీజేపీ నేతల మౌనం తనకు ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరిస్థితు లను అధ్యయనం చేసేందుకు వెళ్లిన పార్టీ అధ్య యన బృందం సభ్యులను పోలీసులు అరెస్టు చేయ డాన్ని కేటీఆర్ ఖండించా రు. రాజకీయాలకు అతీ తంగా ప్రజాసంక్షేమం కోసమే స్వయంగా డాక్ట ర్లతో కూడిన తమ పార్టీ ప్రతినిధి బృందం ఆస్పత్రు లను సందర్శిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఎన్ని పిరికిపంద చర్యలకు పాల్పడినా, ప్రజారోగ్య వ్యవస్థ లోపా లను ఎత్తిచూపుతామని ప్రకటించారు. ప్రభుత్వం నిజాలు దాచని పక్షంలో బీఆర్ఎస్ నిజ నిర్ధారణ కమిటీ దర్యాప్తునకు సహకరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పట్టణ పేదలకు ఉచిత వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 400కు పైగా బస్తీ దవాఖానాలను నడపడం రేవంత్ ప్రభుత్వానికి చేతకావడం లేద న్నారు. ఓ వైపు విష జ్వరాలతో నగరవాసులు నరక యాతన పడుతుంటే, అసమర్థ పాలనలో ఆదుకో వాల్సిన బస్తీ దవాఖానాలకే సుస్తీ చేసిందన్నారు.

## కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలి

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిని కేటీఆర్ ఫోన్‌లో పరామర్శించారు. ఎమ్మెల్యే ఇంటిపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసి విధ్వంసం చేసే ప్రయ త్నం చేశారని, సంఘటన వివరాలు, సునీతాలక్ష్మా రెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై పోలీసులు కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి చిల్లర ప్రయత్నాలతో సునీతాలక్ష్మారెడ్డి లాంటి బలమైన నాయకుల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేమనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలన్నారు. కాంగ్రెస్ ఎన్ని అరాచకాలకు పాల్పడినా, 60 లక్షల మంది కేడర్ కలిగిన బీఆర్ఎస్ కుటుంబం ప్రతీ ఒక్కరికి అండగా ఉంటుందన్నారు. గత పదేండ్లు పకడ్బందీగా సాగిన ఎంబీబీఎస్, బీడీఎస్ అడ్మిషన్ల ప్రక్రియను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే అస్థవస్థంగా మార్చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఎందుకింత గందరగోళాన్ని సృష్టిస్తున్నదని ప్రశ్నించారు. ఈ ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడేదెప్పుడు, కాంగ్రెస్ సర్కారు వైద్యవిద్య ప్రవేశాలు చేసేదెప్పుడని నిలదీశారు. డెడ్‌లైన్ సమీపిస్తున్నా ఈ డైలమాకు తెరదించేదెప్పుడన్నారు. తెలంగాణ బిడ్డలకు స్థానికత విషయంలో అన్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 33 జీఓతోనే ఈ సమస్య వచ్చిందని చెప్పారు. అనవసర జీఓ తెచ్చి అడ్మిషన్ల ప్రక్రియను ఆగం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.స్థానికతపై మార్గదర్శకాలు రూపొందించాలని హైకోర్టు ఆదేశిస్తే.. మళ్లీ సుప్రీం తలుపు తట్టారని ఆగ్రహం వ్యక్తంచేశారు. అత్యున్నత న్యాయస్థానం కూడా తీర్పుచెప్పి నాలుగు రోజులు గడుస్తున్నా వైద్య విద్య ప్రవేశాల్లో ఒక్క అడుగు ముందుకు పడకపోవడం రాష్ట్ర ప్రభుత్వ చేతకానితనం కాకపోతే మరేంటని ఎద్దేవా చేశారు. ఇతర రాష్ట్రాల్లో మెడికల్ అడ్మిషన్ల ప్రక్రియ చివరి దశకు చేరినా.. తెలంగాణలో కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నెలకొన్న ఆందోళనకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.అక్టోబర్ 31లోపు అడ్మిషన్ల ప్రక్రియ పూర్తి చేయకపోతే.. విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందన్న సోయి కూడా ఈ కాంగ్రెస్ సర్కారుకు లేకపోవడం దుర్మార్గమని, క్షమించరాని నేరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లుతెరిచి.. వైద్యవిద్య అడ్మిషన్ల ప్రక్రియను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలిపారు. డెడ్‌లైన్ లోగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. తమ పిల్లల్ని డాక్టర్లుగా చూడాలని కలలుగన్న తల్లిదండ్రుల ఆశలపై నీళ్లు జల్లితే సహించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్య వైఖరి వల్ల ఒక్క విద్యార్థికి నష్టం జరిగినా చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని చంపేశారనే అనుమానం కలుగుతోంది



టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి ఏమయ్యారని టీడీపీ నేత బుద్దా వెంకన్న ప్రశ్నించారు. ధర్మారెడ్డి ఎక్కడున్నా బయటకు రావాలని ఆయన కోరారు. వైఎస్ వివేకాను చంపినట్టే ధర్మారెడ్డిని కూడా చంపేశారనే అనుమానం తనకు కలుగుతోందని సంచలన వ్యాఖ్యలు చేశారు. టీటీడీలో ఏం జరిగిందనే విషయాలను ధర్మారెడ్డి బయటకు వచ్చి చెప్పాలని వెంకన్న డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ అంశంపై వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ హయాంలో రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నప్పుడు కూడా ఇలాగే కారుకూతలు కూశాడని అన్నారు. ప్రభుత్వం నుంచి జీతం తీసుకుని జగన్ పాలేరులా పని చేశారని విమర్శించారు. నిబంధనలు పట్టించుకోని పొన్నవోలు న్యాయ పట్టా రద్దు చేయాలని... హైకోర్టు సుమోటోగా తీసుకుని పొన్నవోలుపై విచారణ జరపాలని కోరారు. ఇంకోసారి పిచ్చిపిచ్చిగా వాగితే బుద్ధి చెపుతామని హెచ్చరించారు.భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల కొండపై నిన్న డ్రామా ఆడారని బుద్దా మండిపడ్డారు. తాను హిందువు అని చెప్పుకుంటున్న భూమన... వాళ్ల ఇంట్లో క్రైస్తవ పద్ధతిలో పెళ్లి చేయలేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్న ఆలయాలను అపవిత్రం చేయడానికి జగన్ ప్రయత్నించారని అన్నారు. ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో సస్పెండ్ అయిన ముగ్గురు ఐపీఎస్ అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ విషయంలో ఇంత దుమారం చెలరేగుతుటే టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డి ఎక్కడ ఉన్నారని టీడీపీ నేత బుద్దా వెంకన్న ప్రశ్నించారువిజయవాడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ధర్మారెడ్డి ఏమయ్యాడని, మాట్లాడడా అని నిలదీశారు. వివేకా తరహాలో ఆయన్ను కూడా చంపేశారనే అనుమానం తమకుందంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ధర్మారెడ్డి ప్రజల్లోకి వచ్చి.. అప్పుడు జరిగిన విషయాలు చెప్పాలని వెంకన్న డిమాండ్ చేశారు. న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపైనా బుద్దా వెంకన్న తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పొన్నవోలు సుధాకర్ రెడ్డి నోటికొచ్చిన విధంగా వాగుతున్నారని మండిపడ్డారు. హైకోర్టు సుమోటాగా తీసుకుని పొన్నవోలుపై కేసుపెట్టాలని వెంకన్న కోరారు.

# యూనివర్సిటీల నుంచి బయటకొచ్చే ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలి

నారా లోకేశ్ ఆదేశించారు. రాష్ట్ర ఉన్నత విద్యశాఖ అధికారులతో మంత్రి లోకేశ్ నేడు ఉండవల్లిలోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు ఆయా కళాశాలల్లో చదువుకునేటప్పుడే ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్ కు అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్ ఇవ్వాలని, బయట మళ్లీ శిక్షణ తీసుకునే పరిస్థితులు ఉండకూడదని స్పష్టంచేశారు. కంప్యూటర్ సైన్స్, మెకానికల్ వంటి వాటితోపాటు సివిల్స్ శిక్షణ కూడా అంతర్భాగం చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో రాష్ట్రానికి చెందిన యూనివర్సిటీలు వెనుకబడి ఉండటంపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ర్యాంకింగ్స్ మెరుగుదలకు విద్యారంగ నిపుణుల సలహాలు తీసుకోవాలని అన్నారు. 2027నాటికి మెరుగైన ర్యాంకింగ్ కోసం ప్రతి యూనివర్సిటీకి లక్ష్యాన్ని నిర్దేశించాలని, ఆంధ్రా, ఆచార్య నాగార్జున వర్సిటీ టాప్-10లో ఉండాలని అన్నారు. 2030, 2047 నాటికి యూనివర్సిటీల్లో ప్రమాణాల మెరుగుకు లక్ష్యాలను నిర్దేశించాలని అన్నారు. రాష్ట్రంలో చదువుకున్న ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా అపార్ ఐడీ ఏర్పాటుచేసి డిజి లాకర్ ఇవ్వాలని తెలిపారు. డిజి లాకర్ సమాచారాన్ని డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇటీవల వరదల్లో సర్టిఫికెట్లు కోల్పోయిన విద్యార్థులకు తక్షణం జారీచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో సర్టిఫికెట్ల కోసం యూనివర్సిటీలకు వెళ్లకుండా పూర్తిస్థాయిలో డిజి లాకర్స్ సిద్ధం చేయాలని అన్నారు. ఏపీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు సర్టిఫికెట్ల పరిశీలనకు ఎక్కువ సమయం పడుతోందని, రాబోయే రోజుల్లో డిజి లాకర్స్ ను ఎఐతో అనుసంధానించడం ద్వారా సులభంగా సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయవచ్చని చెప్పారు.మంత్రి నారా లోకేశ్ నేడు నైపుణ్యాభివృద్ధి శాఖపై కూడా సమీక్ష నిర్వహించారు. రేపు సంబంధిత శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమీక్ష ఉన్నందున ఉండవల్లిలోని నివాసంలో ముందస్తుగా సన్నాహక సమావేశం నిర్వహించారు.

# వైవీ సుబ్బారెడ్డి విచాణకు హాజరు కావాల్సిందే



పవన్ శుభ్రం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వైసీపీ నేతలపై మండిపడ్డారు.తిరుమల కల్తీ లడ్డూ వ్యవహారంలో గతంలో టీటీడీ ఛైర్మన్ గా పని చేసిన వైవీ సుబ్బారెడ్డి విచారణ ఎదుర్కోవాల్సిందేనని పవన్ చెప్పారు. గతంలో టీటీడీ ఈవోగా పని చేసిన ధర్మారెడ్డి ఎక్కుడున్నారో కూడా తెలియడం లేదని విమర్శించారు. లడ్డూ అంశంపై వైసీపీ నేత పొన్నవోలు సుధాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధాకరమని అన్నారు. పొన్నవోలు మదమెక్కి మాట్లాడారని... ప్రస్తుత పరిస్థితుల్లో పొగరుగా మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే ఒప్పుకోవాలని... లేకపోతే సంబంధం లేదని చెప్పాలని అన్నారు. ధర్మాన్ని కాపాడే బాధ్యత మీమీద లేదా? అని ప్రశ్నించారు. సినీ నటుడు ప్రకాశ్ రాజ్ తన గురించి మాట్లాడారని... ఏం జరిగింతో తెలుసుకుని ఆయన మాట్లాడాలని పవన్ అన్నారు. తాను అన్ని మతాలను గౌరవిస్తానని, ఏ మతాన్ని విమర్శించనని చెప్పారు. సనాతన ధర్మంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తప్పు జరిగితే మాట్లాడొద్దా? అని ప్రశ్నించారు. సెక్యులరిజం అంటే టూ వే అని... వన్ వే కాదని చెప్పారు. ఇష్టం వచ్చినట్టు మాట్లాడొద్దని ప్రకాశ్ రాజ్ ను హెచ్చరించారు.తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ కల్తీ ఘటన నేపథ్యంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దీక్షలో భాగంగా ఆయన ఇవాళ విజయవాడ ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో శుద్ధి కార్యక్రమం చేపట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఈ కార్యక్రమం నిర్వహించారు. మొదట ఆలయం మెట్లను నీటితో జనసేనాని శుభ్రం చేశారు. అనంతరం మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు బాలశౌరి, కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఇక ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో అక్టోబర్ 1న పవన్ విరమించనున్నారు. దీనికోసం ఆయన తిరుపతి నుంచి అలిపిరి మెట్ల మార్గంలో తిరుమలకు నడుచుకుంటూ వెళ్లనున్నారు. 2వ తేదీన వెంకటేశ్వరుడిని దర్శించుకున్న తర్వాత దీక్ష విరమించనున్నారు.

# యువతను జిహాద్‌కు సిద్ధం చేస్తున్న సంస్థపై కేసు




ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిషేధించబడిన హిజ్బ్ ఉత్ తహ్రీర్ సంస్థపై జాతీయ దర్యాప్తు సంస్థ కీలక చర్యలు తీసుకుంది. ఈ సంస్థపై ఇప్పటికే కేసు నమోదు చేయగా, ఈ సంస్థకు చెందిన 11 ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు నిర్వహిస్తోంది.భారతదేశంలో ఇస్లామిక్ పాలనకు కుట్ర పన్నుతున్న హిజ్బ్ ఉత్-తహ్రీర్ అనే ఛాందసవాద సంస్థపై చర్యలు తీసుకుంది. ఈ సంస్థ ప్రపంచంలోని అనేక దేశాల్లో నిషేధించబడింది. ఈ సంస్థ ప్రస్తుతం ఇండియాలో యువత బ్రెయిన్ వాష్ చేసి దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేలా చేస్తుంది. ఈ అంశంపై చెన్నై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ఈ సంస్థపై కేసు నమోదు చేసింది. ఇప్పుడు ఈ కేసును ఎన్ఐఏకు అప్పగించారు. దీంతో రంగంలోకి దిగిన ఎన్ఐఏ తమిళనాడులోని 11 చోట్ల దాడులు నిర్వహిస్తోంది.

## హిజ్బ్ ఉత్ తహ్రీర్ అంటే ఏంటి

హిజ్బ్ ఉత్ తహ్రీర్ అనే సంస్థ ఆవేశపూరిత ప్రసంగాలు చేస్తూ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుంది. అంతేకాదు యువతను జిహాద్‌కు సిద్ధం చేయడమే కాకుండా వారికి ఆయుధ శిక్షణ కూడా ఇస్తుంది. రాడికల్ టెర్రరిస్టు సంస్థ కూడా జీవ ఆయుధాల తయారీలో ట్రైనింగ్ ఇస్తున్నారు. దీంతోపాటు ఈ సంస్థ మత మార్పిడిలను ప్రోత్సహిస్తుంది. ఆ విధంగా లవ్ జిహాద్ ఘటనల్లోనూ వీరి హస్తం ఉన్నట్లు అధికారులు గుర్తించారు.

## తండ్రీకొడుకులు

చెన్నై సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్ ప్రకారం రాయపేటకు చెందిన తండ్రీకొడుకులు, వారి సహచరుల ప్రకారం హిజ్బ్-ఉత్-తహ్రీర్‌లో చేరడానికి సిద్ధమైనట్లు వెలుగులోకి వచ్చింది. ఉగ్రవాదానికి సంబంధించిన కేసును క్రైం బ్రాంచ్ ఎన్ఐఏకు అప్పగించింది. దీంతో గతంలో ఇదే కేసులో అరెస్టయిన కొందరు నిందితులను కూడా ప్రస్తుతం విచారిస్తున్నారు. విచారణలో కొంత సమాచారం అందుకున్న తర్వాత వెంటనే పుదుక్కోట్టై, కన్యాకుమారి, తాంబరంతో సహా 11 ప్రదేశాలలో చర్యలు ప్రారంభించింది.

## లండన్ కేంద్రంగా

ఈ క్రమంలోనే మధ్యప్రదేశ్‌లో హిజ్బుత్ తహ్రీర్‌తో సంబంధం ఉన్న 16 మందిని అరెస్టు చేశారు. వీరిలో సగం మంది మతం మారిన తర్వాత ముస్లింలుగా మారినవారే. ఈ ఛాందసవాద సంస్థ లక్ష్యం ఇస్లామిక్ దేశాన్ని సృష్టించడం. అల్లాను నమ్మని వ్యవస్థను రద్దు చేయాలని ఒక వెబ్‌సైట్ కూడా ఉంది. ఈ సంస్థ 1952లో జెరూసలెంలో స్థాపించబడింది. దీని ప్రస్తుత ప్రధాన కార్యాలయం లండన్‌లో ఉండటం విశేషం.

# జగన్.. తిరుమల ఎందుకు వెళ్లావు?

ఎవరైనా సరే దీనికి అతీతులు కారు. అయితే, జగన్ మాత్రం ఈ పద్ధతిని పాటించలేదు. ప్రజలు అధికారం ఇచ్చింది సంప్రదాయాలకు వ్యతిరేకంగా పనిచేయడానికి కాదు అనే విషయం జగన్ గుర్తించలేదు. సంప్రదాయాన్ని గౌరవించకపోతే తిరుమల ఎందుకు వెళ్లారని ప్రశ్నించినందుకు మమ్మల్ని బూతులు తిట్టారు. రథం కాలిపోతే.. తేనెటీగలు కారణమని అన్నారు. తిరుమల పోటులో అగ్ని ప్రమాదం జరిగితే ఏమవుతుందంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. అందుకే భగవంతుడికి అందరం క్షమాపణ చెప్పాలి. ఇక ఆయనే చూసుకుంటాడు. అపచారం చేసి ఆ అబద్ధాలను నిజాలుగా చేయాలని చూడటం స్వామి ద్రోహం" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.తిరుమల ఆలయ పవిత్రతను వైసీపీ అధినేత వైఎస్ జగన్ ధ్వంసం చేశారని ఏపీ సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. తిరుమల శ్రీవారిని జగన్ విశ్వసించేవారా అని సూటిగా ప్రశ్నించారు. దేవుడిని నమ్మకుంటే దర్శించుకోవడం ఎందుకు.. ఎందుకు డిక్లరేషన్ ఇవ్వలేదని నిలదీశారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో ఆలయాలపై నిర్లక్ష్యంగా ప్రవర్తించారని మండిపడ్డారు. ఆనాటి భక్తుల మనోభావాలను పాలకులు భక్తుల మనోభావాలను దెబ్బతీశారని ధ్వజమెత్తారు. తిరుమల శ్రీవారిని జగన్ దర్శించుకోవడంలో ఇబ్బంది లేదు. నిజంగా ఆయనకు శ్రీవారిపై విశ్వసం ఉందా లేదా అనేది ముఖ్యం అని వివరించారు. తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాల్సిన బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు.

డిక్లరేషన్ కంపల్సరీ

సంప్రదాయం ప్రకారం అన్యమతస్థులు తిరుమలలో డిక్లరేషన్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డిక్లరేషన్ ఇచ్చే బాధ్యతను జగన్ మరిచారని మండిపడ్డారు. సంప్రదాయాన్ని గౌరవించకుంటే తిరుమల ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. సంప్రదాయాలకు అనుగుణంగా పనిచేయాలని గతంలో ప్రజలు అధికారం అప్పగించారు. అందుకు జగన్ విరుద్ధంగా వ్యవహరించారు.

నిర్లక్ష్యంగా సమాధానం

రథం కాలిపోతే తేనేటీగలు వచ్చాయని కబుర్లు చెప్పారు. తిరుమల పోటులో ప్రమాదం జరిగితే ఏమవుతుందని కామెంట్ చేశారు. ప్రతిసారి జగన్ నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పవిత్రమైన ఆలయంలో అపచారం చేసి అబద్ధాలను నిజం చేయాలని చూశారు. అది ముమ్మాటికీ ద్రోహం అని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు.

సమీక్ష

అమరావతి సచివాలయంలో డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీ మహేశ్ చంద్ర లడ్హా, ఐజి లా అండ్ ఆర్డర్ శ్రీకాంత్, ఏపీఎస్పీ డీఐజీ బీ రాజా కుమారితో సీఎం చంద్రబాబు సమావేశం అయ్యారు. తిరుపతి లడ్డూ ప్రసాదం పై సిట్ ఏర్పాటు, అనంతపురంలో రథం దగ్ధం, శాంతి భద్రతల అంశాలపై చర్చిస్తున్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో పంది నెయ్యి కలిసిందని తేలడంతో విచారణ కోసం సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన చేసిన సంగతి తెలిసిందే.అనంతపురం జిల్లాలో రథం దగ్ధమయ్యింది. కనేకల్ మండలం హనకనహాల్‌లో అర్ధరాత్రి ఆలయ రథం కాలిపోయింది. ఆగంతకులు నిప్పు పెట్టడంతో రథం కాలిపోయిందని జిల్లా అధికారులు వివరించారు.

అఖండ భూమి

బుధవారం 25-09-2024

## అనాతవరంలో మన ప్రభుత్వం మంచిపభుత్వం

### ప్రసారంలో తెలుగుదేశం నాయకులు....



**ముమ్మిడివరం సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయిడు, ఉపముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్,శాసనసభ్యులుదాట్ల బుచ్చిబాబు ఆదేశాల మేరకు అనాతవరం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం అనాతవరం తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షుడు కురసాల శివబాబు ఆధ్వర్యం లో అనాతవరం గ్రామం సెంటర్ చాకిరేవుపేట, దంగేటివారి పాలెం,ఏరియాలలో నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రభుత్వం 100 రోజుల పాలన, రాష్ట్రంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు,అనా తవరం గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి ప్రజలకు వివరించారు.అక్టోబర్ 2 న జరగబోయే గ్రామ సభలో అర్హులందరికీ కొత్త పెన్షన్ మంజూరు చేయడం జరుగు తుందని దీపావళికి అర్హులైన ప్రతి ఒకరికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలెండర్లు ఉచ్చితంగా ఇచ్చే పథకం కూడా అమలు చేయడం జరుగుతుందని గ్రామ ప్రజలకి వివరంచారు.కార్యక్రమంలో అనాతవరం గ్రామ సర్పంచ్ మిమ్మితి చిరంజీవి, ఉపసర్పంచ్ పేరిచర్ల సురేష్ రాజు,గుబ్బల తాతబ్బాయి,వాసంశెట్టి పట్టాభి రామయ్య,పెయ్యల రమణ, కుంచే శ్రీను,అందే శ్రీను,మట్ట పర్తి రాంబాబు,మట్టపర్తి ఈశ్వరి,గంధం శ్రీను,సలాది అర్జున్,పెంటపాటి సూరిబాబు, చెల్లి శ్రీను,సూధ శ్రీను,జామిశెట్టి శ్రీను,మునుకోటి సాగర్, ఎర్రం శెట్టి అబ్బు సచివాలయ సిబ్బంది నిమ్మన వెంకటేశ్వర రావు,గోకరకొండ శ్రీనివాసు రావు, కైరం నాగు,అడబాల నాని, బొక్కా త్రిమూర్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రముఖ పత్రిక విలేఖరి

## భూఆక్రమణలు ఒక్కొక్కటిగా వెలుగు చూసేనా



**త్రిపురాంతకం సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** త్రిపురాంతకంలో ఓ ప్రముఖపత్రిక విలేఖరి ఎక్కడో కాకినాడ జిల్లా నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడి 2000 సంవత్సరంలో త్రిపురాంతంలోని అందరూ విలేకరులకు ఇచ్చిన ఇళ్ల పట్టాల సైతం తక్కువ రేటుకు కొనుగోలు చేసి అందరి స్థలాలను ఆక్రమించాడు అంతేకాకుండా పాత పోలీస్ స్టేషన్ స్థలమును సైతం ఆక్రమించి మట్టిని సైతం తోలించాడు మండలంలో పలు రెవెన్యూ గ్రామాలలో ఆయన బినామీల పేర్లతో పాటు ఆయన పేరున బంజరు భూములు అక్కు కలిగి ఉండటం పై స్థానికంగా పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు త్వరలో మండలంలోని చేసిన భూ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూసే అవకాశం లేకపోలేదని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు ఈయనకు రెవిన్యూ అధికారులు చుట్టాల వ్యవహరిస్తారని ఆయన అడిగిందే తడువుగా త్రిపురాంతకం రెవిన్యూ లో ఏ పనినైనా చక్కపెట్టే రెవిన్యూ ఉద్యోగ దళారీక వ్యవహరించి ఆయనకు భూములను కట్టబెడుతుండడంపై ఆయనపై ప్రజలలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి దీనిపై త్వరలో పత్రిక కథనాలు వెలువ వెలువడలు ఉన్నాయి.

## జడ్పిటిసి వారా ను పరామర్శించిన వైసీపీ నాయకులు

### వైసిపి రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ మద్ది గోవర్ధనగిరి, ఎగ్జిక్యూటివ్ నెంబర్ రీముల గంగాధర్



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 24:** అనారోగ్యంతో విశాఖ పట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్ లో వైద్య సేవలు పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వార నూకరాజును వైఎస్ఆర్సిపి పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మద్ది గోవర్ధనగిరి, అల్లూరు జిల్లా వైసీపీ పార్టీ ఎడ్యుకేట్ నెంబర్ రీముల గంగాధర్ మంగళవారం పరామర్శించారు మండలంలో జడ్పిటిసి వార నూకరాజు స్వగ్రామమైన చిట్టెంపాడులో పరామర్శించి అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార నూకరాజు ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు అదేవిధంగాఆరోగ్యం పై తగు జాగ్రత్తలు తీసుకొని త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని తెలియజేసినట్లు గోవర్ధనగిరి గంగాధర్ తెలియజేశారు.

## చట్రాపల్లి బాధితులకు నర్సీపట్నం గిరిజన సంఘం ఆర్థిక సాయం

### గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి "ఎస్ ధర్మరాజు "



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 24:** తుఫాను కారణంగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం చట్రాపల్లి గ్రామంలో కొండ చరియల విరిగిపడివిలయం సృష్టించిన నేపథ్యంలో పలువురు గాయాలు పాలై విశాఖ పట్నం కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధితులను నర్సీపట్నం గిరిజన సంఘం ప్రతినిధులు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్ ధర్మరాజు మాట్లాడుతూ కొండ చరియలు విరుగుపడి ఒకే కుటుంబానికి చెందిన ఒకరు మృత్యువాత పడి ముగ్గురు ఆదివాసి బిడ్డలు క్షతగాత్రులై చికిత్స పొందుతున్న కొర్ర సుబ్బారావు (21) పండన్న ( 58) సుమిత్ర ( 20) పరామర్శించి వాదార్చినట్లు తెలిపారు.అలాగే వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుని గిరిజన సంఘం తరఫున కొంత ఆర్థిక సాయం అందించడం జరిగిందని వారు తెలిపారు అదేవిధంగా క్షతగాత్రులు వీలైనంత తొందరగా కోలుకొని తిరిగి వారి పనిలో నిమగ్నం అవ్వాలని భగవంతుని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎస్ శ్రావణ్ కుమార్ ట్రెజరర్ జి బుజ్జిబాబు క్రియాశీలక సభ్యులు ఎల్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు

## కుమ్మపల్లిలో రైతులకు 267యూరియా బస్తాలు పంపిణీ

### పాల్గొన్నసర్పంచ్అరుణ,టీడీపీ నేత దేముడునాయుడు, దళిత నేత విజయ్



**వేపాడ (అఖండ భూమి) సెప్టెంబర్ 24:** మండలంలోని రైతుభరోసా కేంద్రం ఆద్వర్యంలో 267 యూరియా ఎరువుల బస్తాలను మంగళవారం రైతులకు పంపిణీ చేశారు.రైతుల డిమాండ్ మేరకు ప్రభుత్వం 50కేజీల చొప్పున 267 యూరియా ఎరువుల బస్తాలను సరఫరా చేయగా రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టంట్ మణిశ్రీ సారథ్యంలో పంపిణీ చేపట్టగా గ్రామ సర్పంచ్ నౌదు అరుణ, టీడీపీ నాయకులు డెక్కదేముడు నాయుడు, గ్లోబల్ రిపబ్లికన్ పార్టీ జిల్లా కార్యదర్శి కణితి విజయ్,పలువురు గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు. కాగా ఒక్కో యూరియా ఎరువుల బస్తాను 280రూపాయలు చొప్పున అమ్మడం జరిగిందనీ వివిఎ మణిశ్రీ తెలిపారు.

## పోలవరం కాలువ సర్వేను అడ్డుకున్న ఆర్ ఎస్ పేట రైతులు

### తహసిల్దార్ చొరవతో సద్దుమణిగిన వివాదం

### యధావిధిగా సాగిన సర్వే పనులు





**వేపాడ (అఖండ భూమి) సెప్టెంబర్ 24:** మండలంలోని రామస్వామిపేట గ్రామంలో మంగళవారం చేపట్టిన పోలవరం కాలువ సర్వే పనులను గ్రామానికి చెందిన కొంతమంది రైతులు అడ్డుకున్నారు. కాలువ డిజైన్ మార్చాలని లేకుంటే భూముల ధరలు పెంచాలని రైతులు డిమాండ్ చేస్తూ సర్వే సిబ్బందిని అడ్డుకున్నారు.గ్రామానికి చెందిన రైతునేత యలమల రమణ నేతృత్వంలో రైతులు ఆందోళనకు దిగగా సర్వే సిబ్బంది సర్వే పనులను నిలిపివేశారు. దాంతో విషయం తెలుసుకున్న మండల తహసీల్దార్ యుద్ధప్రాతిపదికన రామస్వామిపేట చేరుకుని గ్రామ సర్పంచ్ వడ్లమాని శర్మ, మాజీ సర్పంచ్ గొలగాని కృష్ణమూర్తి , రైతునేత రమణ తదితరుల సమక్షంలో రైతులతో చర్చించారు. ముందుగా భూముల సర్వే చేస్తే గాని కాలువ స్వరూపం కొలిక్కి రాదని, అలాగే నష్టపరిహారం పెంపుపై కూడా మనం ఒక నిర్ణయానికి రాలేమని తహసిల్దార్ సన్యాసి నాయుడు స్పష్టం చేశారు. పోలవరం కాలువ సర్వే పట్ల ఎవరూ ఆందోళన చెందవద్దని రైతుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. దాంతో రైతులు పోలవరం కాలువ సర్వేకు సుముఖత వ్యక్తం చేయడంతో సర్వే పనులు ముందుకు సాగాయి.

## అట్టహసంగా ఇదిమంచి ప్రభుత్వం,







**సెప్టెంబర్ 25 (అఖండభూమి) :** పుల్లలచెరువు మండలం ఐటీ వరం గ్రామంలో %చీణూ% కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా కూటమి ప్రభుత్వంలో చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి గురించి టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన గ్రామ సభను ఉద్దేశించి ప్రసంగించారు.కార్యక్రమంలో %ఋణూ% సాయికుమార్ ఎంపీడీఓ మరియాదాస్ డి ర్ డి ఎపీఎం వెంకటయ్య బీజేపీ ఇంచార్జి ఎనుముల నాగేశ్వరరావు బీవీ సుబ్బారెడ్డి టీడీపీ మండల అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్ అన్ని శాఖల అధికారులు, %చీణూ% కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం సేవలు అద్భుతం

### టిడిపి మండల మహిళా కార్యదర్శి లేగుల పుష్పలత



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 24:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే వివిధ సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని మండల పార్టీ మహిళా కార్యదర్శి మరియు యూనిట్ ఇన్చార్జి లేగుల పుష్పలత పేర్కొన్నారు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలో డౌనూరు పంచాయతీలో నిర్వహించారు ఈ సందర్భంగా పుష్పలత మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం నిరుద్యోగ యువతకు 16 వేల 347 పోస్టులు భర్తీ చేసేందుకు మెగా డీఎస్సీ ప్రకటించడం అవ్వ తాతలకు ఇచ్చే పెన్షన్లు 3000 నుండి 4000 కి పెంచి నెల మొదటి రోజునే అందిస్తున్నారని ఆమె అన్నారు రాబోయే రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేసి పేద ప్రజానీకానికి ఆపద్బాంధవుడు ల చంద్రబాబు నాయుడు నిలుస్తారని హామీ సందర్భంగా కొనియాడారు ముఖ్యంగా మహిళలకు వచ్చే దీపావళి నుండి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చేందుకు అన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో డౌనూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పొట్టిగా నూకరాజు సచివాలయ సిబ్బంది టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రతిభా పరీక్షల్లో సత్తా చాటిన చందులూరు హై స్కూలు విద్యార్థులు

### హర్షం వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు



**వేపాడ (అఖండ భూమి) సెప్టెంబర్ 24:** నియోజకవర్గంలోని లక్కవరపుకోట మండల కేంద్రంలో గల సుపథ ఆశ్రమం 21 వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో చందులూరు హైస్కూల్ కు చెందిన 16 మంది విద్యార్థులు సత్తా చాటారు. ముందుగా జూనియర్ పద్యాల పోటీల్లో కె మోహన్ మురళి ప్రథమ బహుమతి సాధించగా ద్వితీయ బహుమతి నిత్యనివేషితకు దక్కింది. అలాగే వ్యాస రచన పోటీలలో ప్రథమ,ద్వితీయ బహుమతులు గ్రేసీ, నివేశిత గెలుసు కున్నారు. అలాగే వ్యాసరచన సీనియర్ పోటీలలో ప్రథమ ద్వితీయ, బహుమతులను యశస్విని, కార్తీకులుగెలుపొందారు.అలాగే క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులను హేమంత్, ఈశ్వర్ శరణ్ గెలుచుకున్నారు. అలాగే తెలుగు నేర్చుకుందాం అనే ఆట లో హర్షవర్ధన్ కు ప్రథమ స్థానం దక్కింది. అలాగే 7 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు దక్కాయి. పాఠశాల విద్యార్థులు పలు పోటీలలో విజేతలుగా నిలవడం పట్ల పాఠశాల హెచ్ఎం గోవిందరాజు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మాస్టర్ ఉగ్గిని శ్రీను, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు గాలికి వదిలేస్తే.. మంచి ప్రభుత్వమా?

### పాడేరు నియోజకవర్గం జెసిఎస్ "పొట్టిక పోతురాజు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా (అఖండ భూమి) సెప్టెంబర్ 24:** సూపర్ సిక్స్ పథకాలు అంటూ ఎన్నికల్లో హామీలు గుప్పించి గద్దెనెక్కాక వాటిని విస్మరించటమేనా ఇది మంచి ప్రభుత్వం అంటే అని పాడేరు నియోజకవర్గ జేసిఎస్ బూత్ ఇంచార్జ్ పొట్టిక పోతురాజు ప్రశ్నించారు. స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు మేలు చేకూర్చే విధంగా సూపర్ సిక్స్ పథకాలు అంటూ ఎన్నికల మేనిఫెస్టోతో ప్రచారం సాగించారన్నారు. తల్లికి వందనం పేరిట ప్రతి విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు, రైతాంగానికి రైతు భరోసా సాయం కింద 20 వేల రూపాయలు, ప్రతి మహిళకు నెలకు 1500 నగదు పంపిణీ, ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అనే ఆరు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం వాటిలో ఏ ఒక్కదానినైనా అమలుపరిచిందా అని ప్రశ్నించారు. ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తయినప్పటికీ వాటిలో ఏ ఒక్క హామీను అమలుపరచక పోగా ఇది మంచి ప్రభుత్వం అంటూ గొప్పలకు పోతోందని ఎద్దేవా చేశారు. కేవలం ప్రభుత్వం అధికారం చేపట్టాక ఇచ్చిన మాట ప్రకారం వెయ్యి రూపాయలు పెంచి పెన్షన్ 4 వేలు ఇస్తుంది తప్పితే ప్రభుత్వం ఏం చేసింది అనేది ప్రజలందరికీ తెలిసిందే నన్నారు. ఇచ్చిన హామీలు అమలుపరచకుండా ప్రజలను నమ్మించి మోసం చేసిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బుడమేరు వరద బాధితులను పూర్తిస్థాయిలో ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, దీంతో అక్కడి ప్రజలు 20 రోజులుగా ముంపు లోనే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే వాలంటీర్లకు 10 వేలు వేతనం ఇస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనతో ప్రజల కొరిగిందేమీ లేకపోగా ఇది మంచి ప్రభుత్వం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు పరచడంతో పాటు నెలకొన్న సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని ఈ సందర్భంగా పోతురాజు హితవు పలికారు.

## మీల్లంపల్లి టోల్ ప్లాజా వద్ద స్వచ్ఛత సేవా కార్యక్రమం





**యర్రగొండపాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి) :** మీల్లంపల్లి టోల్ ప్లాజా వద్ద స్వచ్ఛత సేవా కార్యక్రమం నిర్వహించరు ఎన్ హెచ్ ఏ ఐ 565 వారి అద్వర్యంలో, వీరు ప్రతి ఒక్కరి చేత ప్రకృతి యొక్క పరిశుభ్రత గురించి ప్రతిజ్ఞ చేపించారు సంవత్సరంలో 100 గంటలు,వారంలో రెండు గంటలు శ్రమదానం కేటాయించాలని ప్రతి ఒక్కరి చేత ప్రమాణం చేయించినారు, ఏవరూ వారికి వారు పతీయడమైనది శుభ్రత గురించి అవగాహన పరచాలని కోరుతున్నారు.

## నూరు శాతం ఇది మంచి ప్రభుత్వం



**యర్రగొండ పాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి) :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తిచేసుకుని ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వం అనిపించుకుని అదే నినాదంతో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశానుసారం తో ఎర్రగొండపాలెం మండలం లో టిడిపి యువ నాయకులు షేక్ రఫీ సచివాలయ సిబ్బందితో కలిసి ప్రభుత్వ పనితీరు గురించి వివరించి కరపత్రాలు పంచి ప్రజల సమస్యలు తెలుసుకొనుట జరిగింది. తెలిపారు ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూఏ ప్రభుత్వం అయినా బాగా పనిచేస్తే 100 రోజుల్లో పరవాలేదు అనిపించుకుంటుంది. కానీ కూటమి ప్రభుత్వాన్ని ఇది మంచి ప్రభుత్వం అంటున్నారు ప్రజలు. అంటే వారు ఈ ప్రభుత్వ పనితీరు పట్ల 100 శాతం సంతృప్తితో ఉన్నారన్న మాట. ముఖ్యంగా విజయవాడ వరదల్లో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు , ఎరిక్షన్ బాబు బాధితులకు అండగా నిలిచిన తీరు అద్భుతం అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ప్రజలలో ఉంటూ గ్రామ సమస్యలు తెలుసుకుంటూ శాశ్వత పరిష్కార దిశగా అడుగులు వేస్తున్నారు మా మంచి నాయకుడు మా మంచి ప్రభుత్వం అని చెప్పుటలో ఎలాంటి సందేహం లేదు అని కొనియాడారుకార్యక్రమంలో షేక్ రఫీ, విద్యా కమిటీ షేక్ రుక్సానా సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సి.ఏం.ఆర్. బియ్యం త్వరితగతిన

## సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున రాజంపేట లోని శంకధార రైస్ మిల్లు ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైసెమిల్లు కు కేటాయించిన వరి ధాన్యం ను తొందరగా సి.ఏం.ఆర్. సరఫరా చేయాలని అన్నారు. రైస్ మిల్లులో వరి ధాన్యం బస్తాలను లెక్కించే విధంగా పేటాలని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్, రాజంపేట తహసీల్దార్ అనిల్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## స్వచ్ఛత వార్షికోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** స్వచ్ఛత సేవా పక్షోత్సవాలలో విస్తృతంగా పాల్గొని పరిసరాలు పరిశుభ్రత, మొక్కల నాటి సంరక్షించడం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున రాజంపేట మండల కేంద్రంలో జరిగిన పలు కార్యక్రమాల్లో కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవా హీ కార్యక్రమం క్రింద పల్లె ప్రకృతి వనం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కస్తూర్బా బాలికల విద్యాలయం.లలో కలెక్టర్ మొక్కలు నాటారు.స్వచ్ఛత సేవా కార్యక్రమంలో భాగంగా కే.జి.బి.వి. లో విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ తిలకించి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యకోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నాదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలనే అన్నారు. విద్యార్థులకు లక్ష్యాన్ని నిర్ణయించుకొని ఆ దిశగా చదువు సాగించాలని సూచించారు. విద్యార్థులకు క్యారియర్ గైడెన్స్ ఒరిఎంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అనంతరం కిచెన్ గదులను తనిఖీ చేశారు. అనంతరం కే.జి.బి.వి. ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఓ. పి. సేవలు విస్తృత పరచాలని అన్నారు. రోగులతో ముచ్చటిస్తూ ప్రాథమిక కేంద్రంలో అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్ర పరచాలని మండల అభివృద్ధి అధికారిని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రుల్లో మొక్కలను నాటారు. ఆసుపత్రిలో పండ్ల మొక్కలు నాటి సంరక్షించాలని తెలిపారు. అనంతరం రాజంపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించి ప్రజలకు అందుతున్న సేవలు, ధరణీ వివరాలు, మండలంలోని విస్తీర్ణం వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలోని రికార్డు గదులను పరిశీలించి, పాత రికార్డుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. పద్మ, డిప్యూటీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. చంద్ర శేఖర్, తహసీల్దార్ అనిల్ కుమార్, మండల విద్య అధికారి రామ స్వామి, కే.జి.బి.వి. అధ్యాపకులు, విద్యార్థులు, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రావాణాపల్లి, కొండకోకరి రైతు

## సేవ కేంద్రం లో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు








### మండల వ్యవసాయ అధికారిని" డి ఉమాదేవి"

**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 25 (అఖండభూమి) :** పొలం పిలుస్తుంది కార్యక్రమాల్లో భాగంగా వ్యవసాయ యాంత్రీకరణ కోసం రైతులతో చర్చించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి తెలిపారు మంగళవారం మండలంలో రావణ పల్లి ,కొండ గోకిరి రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం వ్యవసాయ అధికారిని డి ఉమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ప్రజా ప్రతినిధులు వ్యవసాయ శాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో వరి పంట పొలాలను పరిశీలించి ఎక్కువగా ఆకుమూత తెగులు మరియు అగ్గి తెగులు పరిశీలించడం జరిగిందన్నారు దీనికిగాను రైతులందరూ కూడా ఈ తెగులు నివారణకు 0.6 గ్రాములు ట్రై సైక్లోజల్ ను పిచికారి చేయాలని సూచించారు అదేవిధంగా వ్యవసాయ యాంత్రికరణ కోసం రైతులతో చర్చించారు ప్రస్తుత కనీసంలో ఈ పంట మరియు ఈ కేవైసీలు కోసం కూడా రైతులతో ముఖాముఖంగా చర్చించి వాటికి సంబంధించిన విషయాలను తెలియజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న పశు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ నివారణ చర్యల గురించి వివరించారు రావణా పల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో సుమారుగా 350 ఎకరాల సాగులో ఉన్నందున అక్కడ రైతులందరికీ మండల వ్యవసాయ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపీటీసీ జబ్బిఎన్ ఎఫ్ రైతు సేవ కేంద్రం సిబ్బంది ఎం పి ఓ శాంతి విహెచ్ఎ పాల్గొన్నారు.

## వేపాడలో నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

### ముఖ్యఅతిథిగా హాజరు కానున్న జెడ్పీ చైర్మన్ చిన శ్రీను

### వెల్లడించిన ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు



**వేపాడ సెప్టెంబర్ 25 (అఖండభూమి) :** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బుధవారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంనకు జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన శ్రీను) ముఖ్య అతిథిగా హాజరవుతారని ఎంపీపీ తెలిపారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యులు ఎంపీటీసీలు,సర్పంచులు, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ సత్యవంతుడు కోరారు.

## పోషక ఆహారం తోనే ఆరోగ్యం



**జి. మాడుగుల, సెప్టెంబర్ 24 అఖండ భూమి:** స్థానికం గా దొరికే ఆకు కూరలు సీజనల్ గా దొరికే పళ్ళు, కూరగాయలతో ఎంతో పోషణ ఉంటుందని, వాటిని క్రమం గా ఉపయోగించు కొని సంపూర్ణ ఆరోగ్యం సాధించు కోవాలని సి.డి పి ఓ సువర్ణ అన్నారు. మంగళ వారం మండలం లో పాల మామిడి, లువ్వాసింగి పంచాయతీ లోని పాల మామిడి, కొంతులం, కొక్కిరా పల్లి, లువ్వా సింగి, అంగన్ వాడి కేంద్రాలలో పౌష్టికాహారా వారోత్సవాలు నిర్వహించరు. ఈ కార్య క్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు రత్నకుమారి, అన్న పూర్ణ, కొంతులం స్కూల్ ఉపాద్యాయుడు సింహాచలం నాయుడు, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గున్నారు.

## కేదారేశ్వర ఫార్మర్ ప్రొడ్యూసర్ మహాజనసభ



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 24 (అఖండ భూమి):** ఆర్మూర్ నియోజకవర్గం నందిపేట్ లో సెంట్రల్ సెక్టార్ స్కీమ్ ద్వారా ఏర్పాటైన కేదారేశ్వర నందిపేట్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ రెండవ మహాజనసభను మంగళవారం నిర్వహించారు. ఈ మహాజన సభకు రైతులు. షేర్ హోల్డర్స్ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సభకు అధ్యక్షులు చైర్మన్ వినయ్ కుమార్. డైరెక్టర్లు గుమ్మల సాయిలు. పోతుగంటి సురేందర్. ముఖ్యర విజయ్. దడిగే సాయన్న. డి ఎల్ వి ప్రసాద్. నీలగిరి శ్రీనివాస్. చింతకుంట సాగర్ లు పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతూ కంపెనీ యొక్క లావాదేవీలను సంఘ సభ్యులకు వివరించారు. రైతులందరూ ఐక్యతతో ఉండి తక్కువ ధరకే ఎరువులు నాణ్యమైన విత్తనాలు. పురుగుల మందులను అందించడం. సంఘ సభ్యుల సహకారంతో నిర్దేశించినటువంటి లక్ష్యాలను చేరుకోవడానికి అందరూ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మహాసభకు రైతులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

## పొలంబడి కార్యక్రమం...



**ఎస్ రాయవరం మండలం సెప్టెంబర్ 24 అఖండ భూమి:** పెట్టు గొల్లపల్లి , దార్లపూడి గ్రామం లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం -జరిగింది వ్యవసాయ శాఖ అధికారి డి సౌజన్య మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుటకు వ్యవసాయ మరియు అనుబంధ శాఖలు వారం లో ప్రతి మంగళ, బుధ వారాల్లో క్షేత్రాల్లో పర్యటిస్తారుఅని, రైతులకు సంబంధించిన అనుబంధ శాఖలలో ఆధునిక పరిజ్ఞానాన్ని గురించి రైతులకు వివరించి చూపించడం జరిగింది, క్షేత్ర స్థాయిలో పర్యటించి చీద పీడల నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు

## ఇందేశమ్మ అమ్మవారిని దర్శించికున్న హోంమంత్రి



**కోటఉరట్ల మండలం కండ భూమి సెప్టెంబర్ 24:** మండలంలో పందూరు గ్రామం ఇందేశమ్మ అమ్మవారిని దర్శించికున్న హోం మంత్రి వంగలపూడి అనిత.ఇందేశమ్మ ఆలయంలో ప్రత్యేక పూజులు నిర్వహించిన హోం మంత్రి.ఇందేశమ్మ అమ్మవారి మొక్కుతీర్చుకున్న మంత్రి.రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించిన హోం మంత్రి.ఘనంగా స్వాగతం పలికిన స్థానిక నేతలు.

## ఎస్ ఈ జెడ్, ఫార్మా కార్మికులందరికీ 20% బోనస్

## అక్టోబర్ నెల జీతంతో కలిపి వెంటనే చెల్లించాలి సిఐటియు




**అచ్యుతాపురం సెప్టెంబర్ 24 (అఖండ భూమి ):** దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. రాము, మండల కన్వీనర్ కే. సోమినాయుడు డిమాండ్. చట్ట ప్రకారం మార్చినాటికి ప్రతి కంపెనీ యాజమాన్యం బ్యాలెన్స్ సీట్ తయారుచేసి నోటీస్ బోర్డ్ లో పెట్టాలి బోనస్ చట్టం 1965 ప్రకారం ప్రతి కంపెనీలో పర్మినెంట్, క్యాజువల్, కాంట్రాక్టు కార్మికులందరికీ యాజమాన్యాలు బోనస్ చెల్లించాలి బోనస్ అనేది బకాయిపడ్డ వేతనం లాభనష్టాలతో నిమిత్తం లేకుండా సెక్షన్ 31 ప్రకారం బోనస్ చెల్లించాలి నష్టాలు వచ్చినా 8.33% చెల్లించాలి నెల జీతం 21 వేలు లోపున్నారు అందరికీ చట్టం వర్తిస్తుంది 21 వేలకు అదనంగా జీతం వచ్చే వారందరికీ ఇన్సెంటు పేరుతో బోనస్ చెల్లించాలి బోనస్ అనేది హక్కు- భిక్ష కాదు బోనస్ చెల్లించని యజమానులపై అధికారులు చర్యలు తీసుకొని బోనస్ చెల్లించాలని కార్మికులందరూ యాజమాన్యలపై ఒత్తిడి తెచ్చి ఈనెల జీతంతో పాటు బోనస్ ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఆర్. సత్తిబాబు, నూకి నాయుడు ,మోటూరు అప్పలరాజు, దేశంశెట్టి. శ్రీనివాసరావు, మామిడి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరాపల్లిలో తాటాకుఇల్లు దగ్ధం





**యస్ రాయవరం అఖండ భూమి న్యూస్ సెప్టెంబర్ 24:** మండలంలోని ఉప్పరాపల్లి గ్రామంలో తాటాకు ఇళ్ళు దగ్ధమైంది. మంగళవారం తెల్లవారుఝామున గ్రామానికి చెందిన సేనాపతి సత్యన్నారాయణకు చెందిన తాటాకు ఇంటికి అదే గ్రామానికి చెందిన సేనాపతి నూకరాజు అను వ్యక్తి నిప్పంటించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఇంటిలో నివాసముండే సత్యన్నారాయణ కుటుంబం ఇటీవల నూతనంగా నిర్మించుకున్న ఇంటిలోకి వెళ్ళడంతో పెను ప్రమాదం తప్పింది. గతంలో ఒకసారి ఇదే ఇంటికి నిప్పు పెట్టగా గ్రామస్థులంతా ఆర్పివేసారని భాధితురాలు ఆదిలక్ష్మి తెలిపింది. నిందితుడు పప్పల ప్రకాశరావు చిన్నచిన్న దొంగతనాలు చేస్తూ, సైకో మాదిరి ప్రవర్తిస్తుంటాడని గ్రామస్థులు తెలిపారు. బాధితులిచ్చిన సమాచారం మేరకు యస్ రాయవరం పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో బాధిత కుటుంబానికి చెందిన టివి, బీరువా, ఇంటి సామగ్రి, బట్టలు, గ్రామానికి చెందిన పప్పల ప్రకాశరావుకు చెందిన టివిఎస్ ఎక్స్ ఎల్ మోటారు సైకిలు దగ్ధమయ్యాయి.

## ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలి

### ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ .నెట్ 2.0 పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ రాష్ట్రంలో ఓటర్ నమోదు కార్యక్రమం కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి, స్పెషల్ సమ్మరీ రివిజన్, ఈ.ఆర్.ఓ నెట్ 2.0 పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, గత వారం రోజులుగా నూతన ఓటర్ నమోదు పై చేపట్టిన ఇంటింటి సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటి వరకు 90 శాతం పైగా ఇంటింటి సర్వే పూర్తయిందని, సెప్టెంబర్ 28 నాటికి 100% ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని అన్నారు.పెండింగ్ ఉన్న ఓటర్ నమోదు సంబంధించి ఫారం 6, ఫారం 7, ఫారం 8 దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సీ.ఈ.ఓ ఆదేశించారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారి వివరాలు నోటీసు జారీ చేసి నిర్దేశిత పద్ధతిలో ఫాలో అయిన తరువాత తొలగించాలని అన్నారు.ఇంటింటి సర్వే లో ఆధార్ నెంబర్ సేకరణ తప్పనిసరి కాదని , ఓటర్లు ఇష్టం ఉంటే ఇవ్వవచ్చని, బలవంతం చేయరాదని అన్నారు. ఇంటింటి సర్వే సంబంధించి వచ్చిన నూతన ఓటర్ నమోదు దరఖాస్తుల వివరాలు, నూతన ఓటర్ల నమోదు సంబంధించిన అంశాలు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలని అన్నారు.నూతన ఓటరు కార్డుల ముద్రణకు సంబంధించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సమర్పించాలని, పోలింగ్ కేంద్రం లోకేషన్, ఫోటోలను బి.ఎల్.ఓ యాప్ లను అప్ లోడ్ చేయాలని అన్నారు. బి.ఎల్.ఓ యాప్ వినియోగం పై బూత్ స్థాయి అధికారులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 ముందు పూర్తి చేయాలని సీఈఓ అధికారులను ఆదేశించారు. మెదక్ -నిజామాబాద్ -అదిలాబాద్ -కరీంనగర్ జిల్లాల గ్రాడ్యుయేట్స్, టీచర్లు, ఖమ్మం నల్గొండ జిల్లాల టీచర్ల శాసనమండలి సభ్యుల నియోజకవర్గ స్థానాలకు ఎన్నిక కోసం సెప్టెంబర్ 30న , పబ్లిక్ నోటీస్ జారీ చేసి ఓటర్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు'.

**వీడియో సమావేశం అనంతరం**

అధికారులతో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, ఇంటింటి సర్వే వంద శాతం పూర్తి చేయాలని అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో లేవనెత్తిన రేషనలైజేషన్ పరిశీలించాలని, వారి అభ్యతరాల ను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్లు, సంబంధిత విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## వ్యవసాయంతోనే దేశం అభివృద్ధి చెందుతుంది

### ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి.








**వేపాడ, సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** వ్యవసాయంతోనే దేశం అభివృద్ధి చెందుతుందనిశృంగవరపుకోట నియోజకవర్గం ఎమ్మెల్యేకోళ్ల లలిత కుమారి అన్నారు.మండలంలోని కొండగం గుబాడి పంచాయతీలో గల దిబ్బపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని,ముందుగా గ్రామంలో గల పంట పొలాల్లో పర్యటించి పంటలను పరిశీలించారు.అనంతరం జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి పొలం పిలుస్తోంది పోస్టర్ ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు ఎంతో మేలు చేస్తుందని సాగులో ఎదురవుతున్న ఆటంకాలు, ఇబ్బందులను అధిగమించేందుకు ఇది దోహదపడుతుందన్నారు.వ్యవసాయ అనుబంధ శాఖల అదికారులు ఇందులో భాగస్వామ్యం అవుతారని ప్రతి మంగళ,బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం,దేశం బాగుంటుందన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు బృందం క్షేత్రస్థాయిలో పర్యటిస్తారని,సాగులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు లోపాలను గుర్తించి అవసరమైన సలహాలు,సూచనలు, అందించారు.ఆధునిక సేద్యం దిశగా రైతులు అడుగులు వేసేలా ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు.ఖరీఫ్,రబీల్లో చెరో నాలుగు నెలలు ఈ కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళిక తయారు చేసామన్నారు.అలాగే గ్రామంలో గల సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి లక్ష్మి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోతల వెంకటరమణ,మాజీ సర్పంచ్ చల్లా వెంకటరావు,వావిలపాడు వైస్ సర్పంచ్ దేముదు నాయుడు,మాజీ ఎంపీటీసీ గనివాడ వెంకటరావు, నీటి సంఘం ప్రెసిడెంట్ అవగడ్డ పిన్నం నాయుడు,ఏ.డి.ఏ స్పెషలాఫీసర్ ఆర్.అన్నపూర్ణ,మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ,ఎంపీడీవో సాయి కూర్మనాద్ పట్నాయక్,ఏఆర్ఎస్ సీనియర్ సైంటిస్ట్ ఎన్.అనురాధ, మార్కెటింగ్ ఎ.డి బి.రవి కిరణ్, మార్కెటింగ్ సెక్రెటరీ కె.విజయ బాబు, ఏ డి ఏ కొత్తవలస ఎల్. విజయ,హెచ్.ఓ పి.పద్మ, బొద్దాం వెటర్నరీ డాక్టర్ అనిల్, ఎడిషనల్ డిపిఎం (ఎన్.పి.సీ.ఎన్.ఎఫ్),మండల వ్యవసాయ అధికారి సీ.బీ యశ్వంతరావు,ఏఈఓ అక్కు నాయుడు,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ఎం.పవన్ కుమార్,జడ్.బి.ఎన్.ఎఫ్ వసంత, సబల్ ప్రాజెక్ట్ శ్రావణి,తెలుగుదేశం,జనసేన,బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రతా కల్పించాలని వినతి పత్రం అందజేత



**యర్రగొండపాలెం అఖండ భూమి సెప్టెంబర్ 24:** అక్టోబర్ ఒకటో తేది నుంచి నూతన మద్యం విధానం అమలు చేస్తామంటున్నారు.కనుక మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజస్ కార్పొరేషన్ సేల్స్ మెన్లు, సూపర్ వైజర్లు కోరారు.ఈ మేరకు యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలకు చెందిన సిబ్బంది అంత మార్కాపురంలోని ఐఎంఎల్ డిపో మేనేజర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఐఎంఎల్ డిపో మేనేజర్ రాధాకృష్ణకు వినతి పత్రం అందజేశారు.ఈ సంధర్భంగా ప్రభుత్వ మద్యం దుకాణాల సేల్స్ మెన్ లు,సూపర్ వైజర్ల సంఘం నాయకులు గర్నెపూడి విలియం కేరి, రాములు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా తాము ప్రభుత్వ వైన్ షాపులలో సేల్స్ మెన్లు,సూపర్ వైజర్ లుగ పని చేస్తున్నామన్నారు. ఉద్యోగ భద్రత కోసం ఏపి ఎస్ సిఎల్ ఎండిని ఉద్యోగ భద్రత కోసం కలవగా మూడు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం చెబుతామన్నారు.కానీ ఎటువంటి పిలుపు లేదు. దీంతో తమలో అభద్రతా భావం పెరుగుతుందని వాపోయారు.తమకు ఏజన్సీల నుంచి పిఎఫ్, ఈఎస్ఐలు ఇప్పటికి కూడా బకాయిలు ఉన్నాయని తెలిపారు జీవో నెంబర్ 357/2019 ద్వారా సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాలు నియమించడం జరిగిందన్నారు.ఈ జీవోలో మాకు 7,8లో ప్రతి సంవత్సరం కూడా బోనస్ ఇస్తామని తెలిపిన విషయం గుర్తు చేశారు. కానీ అవి మాకు అందలేదని వాపోయారు. వీటి మీద తగు విచారణ జరిపి ఇచ్చిన జీవో ప్రకారం అందరికి శ్రమ దోపిడి లేకుండా మా బకాయిలు చెల్లించాలని కోరారు.గత ప్రభుత్వంలో ఉన్న ఎండి తమ వ్యక్తిగత ప్రయోజనాల నిమిత్తం మమ్మిల్ని ఏపిసిఓఎస్ లో కలపమని జీవో ఉన్నా కలపలేదని తెలిపారు. తమకు 35 సంవత్సరాలు వయస్సు దాటి పోవడంతో ప్రైవేటు కంపెనీలకు కూడా అర్హత లుకుండా పోయిందన్నారు.దీంతో తమ కుటుంబాలు బజారున పడే అవకాశం ఉందన్నారు.కాబట్టి మాకు వేరొక ఔట్ సోర్సింగ్ కార్పోరేషన్ లో ఎక్కడైనా ఉద్యోగం కల్పించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మద్యం దుకాణాల"సేల్స్ మెన్లు,సూపర్ వైజర్ లు సురేష్,రమణారెడ్డి, కోటేశ్వరరావు,షేక్ మాబు హుస్సేన్, వెంకటేశ్వర్లు, రత్నం,అహరోన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి హాజరు కాని వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు. ఎంపిడివో సత్యన్నారాయణ






**యస్ రాయవరం అఖండ భూమి న్యూస్ సెప్టెంబర్ 24:** మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అయిన మండల అధికారులపై ఆయా శాఖల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఇంఛార్జ్ ఎంపిడివో సత్యన్నారాయణ తెలిపారు. మంగళవారం ఉదయం ఎంపిపి కోన లోవలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ శాఖల నుండి సమీక్ష నిర్వహించారు. దీనిలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ విభాగం సమీక్షలో సర్వసిద్ధి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పనితీరుపై పలువురు ప్రజా ప్రతినిధులు సమావేశంలో ఫిర్యాదు చేశారు. సర్వసిద్ధి ఆరోగ్యకేంద్రం నుండి సమావేశానికి రావలసిన డాక్టర్లు సమ్మెలో ఉన్నందున, ఎంపిహెచ్ఓ రావాల్సి ఉంది. ఆయన సెలవులో ఉన్నందున సిబ్బంది వచ్చి సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితి రావడంతో ఇంఛార్జ్ ఎంపిడివో సత్యన్నారాయణ కలుగ చేసుకుని సమావేశానికి హాజరయ్యే ప్రతి అధికారి పూర్తి సమాచారంతో రావాలని సూచించారు. సర్వసిద్ధి సిబ్బంది పనితీరుపై తరచూ ఫిర్యాదులొస్తున్నాయని, వాటిపై జిల్లా వైద్యాధికారికి నివేదిస్తామన్నారు. సమావేశానికి హాజరు కాని అధికారికి మెమో జారీ చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఆర్ డబ్యుఎస్, వ్యవసాయశాఖ తదితర శాఖల నివేదికలు సమీక్షించారు. అయితే ప్రతి సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలపై అధికారులు తూతూ మంత్రంగా సమాధానం చెప్పడం తప్ప, తదుపరి సమావేశంలో వేటిని పరిష్కరించారో తెలియచేయకపోవడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎంపిడివో వచ్చే సమావేశం నుండి మొదట అజెండాగా ముందు సమావేశం సమస్యల పరిష్కార అజెండాను ప్రవేశపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహాశీల్దారు కె కుమార స్వామి, జెడ్పీటిసి కాకర దేవి, వైస్ ఎంపిపిలు బొలిశెట్టి గోవిందు, అప్పన్న ఎంపిటిసిలు, సర్పంచ్ లు పాల్గొన్నారు.

## అధికారులతో సమావేశం రాష్ట్ర హోమం మంత్రి



**యస్ రాయవరం మండలం అఖండ భూమి న్యూస్ సెప్టెంబర్ 24:** మండలంలో వాకపాడు పంచాయితీ పరిధిలో వాకపాడు, బంగారమ్మపాలెం,వాతాడ గ్రామాల ఎన్ ఏఓబి నిర్వాసిత ప్రాంతాల ప్రజలతో హోంమంత్రి అనిత సమావేశమయారు.నక్కపల్లి మండల ం సారిపల్లపాలెం మంత్రి స్వగృహం వద్ద జరిగిన సమావేశానికి అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,ఎస్పీ దీపిక,నర్సీపట్నం ఆర్డీఓ,అధికారులు హాజరయ్యారు. దేశరక్షణ కోసం తమ భూములు ఇచ్చామని,జీవణ ఉపాధికి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని బంగారమ్మపాలెం మత్స్యకారులు కోరారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి,జెట్టి నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేసారు. అలాగే బంగారమ్మపాలెం గ్రామస్తులపై పెట్టిన కేసులపై కూడా ప్రస్తావించారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ మత్స్యకారుల జీవనఉపాధికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జెట్టి నిర్మాణంపై కూడా దృష్టి సారించాలన్నారు.వాకపాడు పంచాయితీలో గల ఎన్ ఏ ఓ బి నిర్వాసిత గ్రామాలకు మంచి జరిగేలా చూడాలని అధికారులకు మంత్రి సూచించారు. అలాగే



బంగారమ్మపాలెం గ్రామంలో కల్వర్టలు నిర్మిస్తామని మంత్రి చెప్పారు. బంగారమ్మపాలెం గ్రామస్తుల %చీుశీఎ%కి సంబంధించిన కేసుల వివరాలు ఇవ్వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ దీపిక చెప్పారు.ఈ రోజు సమావేశంలో చర్చించిన అంశాలపై గ్రామస్తులతో చర్చిస్తామని, మరోసారి అధికారులతో సమావేశం నిర్వహించాలని ఎన్ ఏ ఓ బి నిర్వాసితులు మంత్రిని కోరారు.త్వరలో మరోసారి సమావేశం నిర్వహిస్తామని మంత్రి చెప్పారు.

## సట్లపల్లి సవితపై సమగ్ర విచారణ జరిపించాలి

### సుర్బిర్యాల్ సర్వసమాజ్ సభ్యుల డిమాండ్

### వెయ్యి మంది తరలిరావడంతో ఉద్రిక్త వాతావరణం








**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 24 (అఖండ భూమి):** ఆర్మూర్ మండలంలోని సుర్బిరియల్ తాజా మాజీ సర్పంచ్ సట్లపల్లి సవిత గ్రామపంచాయతీ స్థలం కబ్జా చేసి రెండు మడిగెల నిర్మాణం నిర్మాణం చేసిందని. అవకతవకలకు పాల్పడిందని ఆరోపిస్తూ సోమవారం సుర్బిరియల్ సర్వ సమాజ్ సభ్యులు వెయ్యి మంది గ్రామస్తులతో ఆందోళన చేశారు. లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం రాకుండా డివిజన్ లోని సీఐ.ఎస్ఐలు తరలివచ్చి ఎటువంటి గొడవలు కాకుండా చూశారు. వివరాల్లోకి వెళితే సుర్బిర్యాల్ తాజా మాజీ సర్పంచ్ సట్లపల్లి సవిత గ్రామపంచాయతీ స్థలంలో అక్రమంగా రెండు మడిగేలా నిర్మాణం చేసిందని సోమవారం సర్వసమాజ్ సభ్యులు మడిగే లకు తాళాలు వేసి స్వాధీనం చేసుకున్నారు. దీంతో సట్లపల్లి సవిత సర్వ సమాజ్ సభ్యులు దళిత మహిళ అని చూడకుండా కులం పేరుతో దూషించి. తనపై దాడి చేశారని ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో సర్వ సమాజ్ సభ్యులపై ఫిర్యాదు చేయడంతో అవినీతి అక్రమాలకు పాల్పడి పైగా సర్వ సమాజ్ సభ్యులపై ఫిర్యాదు చేయడాన్ని ఆగ్రహించి మంగళవారం ఇంటికి ఒకరు చొప్పున సుమారు వెయ్యి మంది పోలీస్ స్టేషన్కు తరలివచ్చి సట్లపల్లి సవిత పై సమగ్ర విచారణ జరిపించాలని. సర్పంచిగా చేసిన సమయంలో అనేక అవకతవకలకు పాల్పడిందని వారు ఆరోపించారు. ఏసీపీ బసవ రెడ్డి. ఎస్ హెచ్ ఓ రవికుమార్. తాసిల్దార్ గజానంద్ శాంతియుత పరిష్కారం కోసం ఇరు వర్గాలతో మాట్లాడారు. విచారణ జరిపి సమస్యను పరిష్కరిస్తామని ఏసీపీ బసవ రెడ్డి మీడియాకు తెలిపారు.

## వినయ్ రెడ్డిని సన్మానించిన లయన్ నివేదన్..

### నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్ష..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 24 (అఖండ భూమి):** ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు ప్రొద్దుటూరు వినయ్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని పివిఆర్ భవన్ లో జి జి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు లయన్ నివేదన్ గుజరాతి (ఎం జె ఎఫ్) పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా నివేదన మాట్లాడుతూ వినయ్ రెడ్డి నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు. ఆయురారోగ్యాలతో ఉండాలని.ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని నివేదన్ ఆకాంక్షించారు. వినయ్ రెడ్డిని సన్మానించిన వారిలో రోటరీ ఆదర్శ మాజీ అధ్యక్షుడు డిజే దయానంద్. బేల్దారి శ్రీనివాస్. బోచ్కర్ వేణు తదితరులు ఉన్నారు.

## పాఠాలు చెప్పవలసిన ప్రిన్సిపల్ ఆసభ్య పదజాలం

### నారాయణ స్కూలు ఎదుట ఉద్రిక్తత వాతావరణం



**సూర్యాపేట, సెప్టెంబర్: 24 (అఖండ భూమి):** సూర్యాపేట నారాయణ స్కూల్ ముందు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. పాఠాల చెప్పవలసిన ప్రిన్సిపాల్ విద్యార్థినిని బూతులు తిడుతుంటాడని తల్లిదండ్రులు పిడిఎస్యు నాయకులు ఆరోపిస్తూ పాఠశాల ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు పిడిఎస్యు నాయకులు మాట్లాడుతూ ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరితో విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నానీ అన్నారు. విద్యార్థులను చైతన్యవంతం చేయడంలో ముందుండాలే గాని ఈ విధంగా ప్రిన్సిపల్ బూతులు, దుర్భాషణ లాడటం తగదనీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాఠశాల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని భీష్మించు కూర్చున్నారు.

## జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు రూ.3.33 కోట్లతో రోడ్లు మంజూరు

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు, సెప్టెంబరు, 24 : అఖండ భూమి) :** పర్యాటక అభివృద్ధి లో భాగంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు రూ.3.33 కోట్లతో రోడ్లు మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని అన్ని పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన డిస్ప్లే బోర్డును జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఉన్న మతపరమైన పర్యాటక ప్రాంతాలు, ఎకో టూరిజం స్పాట్స్, హెరిటేజ్ టూరిజం ప్రాంతాల వివరాలు ప్రజలకు సమగ్రంగా తెలిసేలా ప్రదర్శన బోర్డులను ఏర్పాటు చేసి అన్ని పర్యాటక ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు.. తొలుత కలెక్టరేట్లో ఈ బోర్డును ప్రదర్శిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పర్యాటక అభివృద్ధి లో భాగంగా జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు రూ.3.33 కోట్లతో అప్రోచ్ రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. గార్గేయ పురం, జగన్నాథ గట్టు, కేతవరం గుహలు, ఉరుకుంద, అశోకా శిలా శాసనాలు, సుంకేసుల,రూపాల సంగమేశ్వర స్వామి, హరిత రాక్ గార్డెన్ ప్రాంతాల్లో రోడ్లను మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి విజయ పాల్గొన్నారు.

## తుగ్గలి నాగేంద్ర ను, ఎమ్మెల్యే శాంబాబును ఘనంగా సన్మానించిన విద్యా కమిటి చైర్మన్ దంపతులు



**తుగ్గలి సెప్టెంబర్ 24 అఖండ భూమి న్యూస్:** అభిమానంతో ఎమ్మెల్యే శ్యాం బాబు, టిడిపి సీనియర్ నాయకులు నాగేంద్రలను మంగళవారం స్కూల్ చైర్మన్ దంపతులు బెస్త తిమ్మప్ప, బెస్త పద్మావతి పూలమాలలు శాలువాలు వేసి సన్మానించారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తుగ్గలి లో ఏర్పాటు చసిన సందర్భంగా వారికి సన్మానం చేసి అనంతరం మాట్లాడుతూ తుగ్గలి మండల అభివృద్ధికి, పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని వారు ఎమ్మెల్యేను కోరారు. గత టీడిపి హయాం లోనే అభివృద్ధి సాధ్యమయ్యిందని చెప్పారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం గా ఉంటాం



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** పౌష్టికాహారంతో వ్యాధులు దూరం అవుతాయని ఐసీడీఎస్ సూపర్ వైజర్ కెవి సుబ్బమ్మ తెలిపారు. మంగళవారం యర్రగొండపాలెం మండలంలోని అయ్యంబొట్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.తల్లులకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధినిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల న్యూట్రి గార్డెన్ లలో ఆకుకూరలు పెంచాలని చెప్పారు.ఆకుకూరలు ద్వారా ఐరన్,మినరల్స్, విటమిన్స్ లభిస్తాయని తెలిపారు.అనంతరం పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలుపుతూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఆ తర్వాత అంగన్వాడీ కేంద్ర ఆవరణలో మహిళల చేత ముగ్గుల పోటీలు నిర్వహించారు.అధిక సంఖ్యలో మహిళలు పోటీలలో పాల్గొని ముగ్గులు వేశారు. ఉత్తమంగా ఎంపికైన ముగ్గురు వేసిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల,ఆయలు, గర్భిణీలు,బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# మాదారం,తాండూర్, భీమిని,కన్నెపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా సందర్శించిన సిపి

### బాధితులకు పోలీస్ స్టేషన్ కి వెళ్తే సత్వర న్యాయం జరుగుతుంది అనే నమ్మకం, భరోసా కల్పించాలి:పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.





**బెల్లంపల్లి సెప్టెంబర్ 24(అఖండ భూమి):** రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి సబ్ డివిజన్ తాండూర్ సర్కిల్ పరిధిలోని మాదారం,తాండూర్,భీమిని, కన్నెపల్లి పోలీస్ స్టేషన్ లను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజి)ఆకస్మికంగా సందర్శించారు.పోలీస్ స్టేషన్లను చేరుకున్న సీపీ ముందుగ పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి అని సూచించారు. పోలీస్ స్టేషన్ సిసిసి పిటిషన్ లను వాటి రికార్డ్ లను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పిర్యాదుల విషయం లో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి.పోలీస్ స్టేషన్ రికార్డ్స్,పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు,వారు చేస్తున్న విధులు,పనితీరు,వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు,కాలనీ,గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయని,ట్రాఫిక్ సమస్య లు,లా ఆర్డర్ సమస్యలు, మహిళలు సంబందించిన కేసులు, సమస్యలు,క్రైమ్ నియంత్రణ చర్యలు,సిసి కెమెరాల ఏర్పాటు గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రతి ఒక్కరికి పోలీస్ సేవలు రీచ్ కావాలని ఎస్ఐ లకు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి విషయం కు బాధ్యత గా వ్యవహరించాలి అని,ప్రతి గ్రామం లో ఒక ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి.ప్రజలు,యువత తో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలి ఏదైనా సమాచారం వచ్చిన వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్ళాలి అని సూచించారు. యువత భవిష్యత్తు కోసం ఉద్యోగాలకోసం ప్రయత్నం చేసేవారికి పోలీస్ తరుపున ఎప్పుడు అండగా ఉండాలి అన్నారు. బ్లూ క్లోట్స్ సిబ్బంది డయాల్ 100 కాల్స్ కి వెంటనే స్పందించి వారు సంఘటన స్థలంకి త్వరగా చేరుకోవాలని సూచించారు.బ్లూ క్లోట్స్,పెట్రో కార్ సిబ్బంది రాత్రి సమయంలో రౌడీ షీటర్స్ కేడి లు,డిసి లు,సస్పెక్ట్ షీట్స్ ల ఇళ్లను,పాయింట్ బుక్స్ లను తప్పనిసరిగా తనిఖీ చేయాలి. పోలీస్ స్టేషన్ పరిధిలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించి ప్రజల సమస్యలు, పిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల సరఫరా,విక్రయం, అక్రమ రవాణా,సేవించడం వంటి వాటిపై,అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సీఐ కుమార్ స్వామి, మాదారం ఎస్ఐ సౌజన్య, తాండూర్ ఎస్ఐ కిరణ్,ఎస్ఐ భీమిని విజయ్ కుమార్, ఎస్ఐ కన్నెపల్లి గంగారాం లు ఉన్నారు.

# కర్జి జంగాల్ పేట్ ఇసుక రిచ్ ను ప్రభుత్వం వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి



ఇసుకరాక నిర్మాణ పనులు జరగక ఉపాధి కోల్పోతున్న భవన నిర్మాణ కార్మికులు, మధ్యతరగతి ట్రాక్టర్ యజమానులను ఆదుకోవాలి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ కాంటా చౌరస్తా (అంబేద్కర్ చౌరస్తా) వద్ద భవన



నిర్మాణ కార్మికులతో కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం

**బెల్లంపల్లి సెప్టెంబర్ 24(అఖండ భూమి):** బెల్లంపల్లి పట్టణ ప్రాంతంలో ఇసుక కొరత వలన,వేలాది అసంఘటిత కార్మికులకు, మధ్యతరగతి ట్రాక్టర్ యజమానులకు ఉపాధి లేకుండా పోయింది.గతంలో పాలవాగు నుండి ఇసుక సరఫరా జరిగేది.ఇప్పుడు కర్జి జంగాలపెట్ నుండి ఆన్లైన్ ద్వారా ఇసుక సరఫరా జరగడం ఆగిపోయింది.కర్జీ జంగాల పేట్ వాగుపై చెక్ డ్యాం నిర్మించడంతో వాగులో నీరు నిలువ అయ్యి ట్రాక్టర్లు నడవనటువంటి పరిస్థితి నెలకొన్నది.చెక్ డాం నిర్మించే సందర్భంగా బెల్లంపల్లి నియోజకవర్గానికి ఉన్న ఏకైక ఇసుక రిచ్ కర్జీ జంగాలపెట్, దీన్ని దృష్టిలో పెట్టుకొని,రోడ్ డ్యామ్ నిర్మించడం,లేదా ఇసుక తరలింపుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించడంలో ప్రభుత్వము సంబంధిత శాఖలు పూర్తిగా విఫలమయ్యాయి.ఇసుక కావాలంటే ట్రాక్టర్ 5500, పెట్టిమంచిర్యాల నుండి తెప్పించుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది,ఇది సాధారణ ఇల్లు నిర్మించుకునే కుటుంబాలపై నేడు భారంగా పరిణమించింది దీన్ని దృష్టిలో పెట్టుకొని బెల్లంపల్లి శాసనసభ్యులు యుద్ధ ప్రాతిపదికన చర్యలకు ఉపక్రమించాల్సినటువంటి అవసరం ఉంది.అధికారులతో మాట్లాడి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు,ఖర్జీ జంగాల్ పేట్ వాగుపై రోడ్ డ్యాం,లేదా ఇతర పద్ధతులను అనుసరించి ఇసుకను అందుబాటులోకి తేవాలని కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తున్నది.ప్రభుత్వము ఇసుక రిచ్ లపై వచ్చే ఆదాయము, అధికారులకు వచ్చే ఆమ్యామ్యాలకు ఆశపడకుండా వేలాదిమందికి ఉపాధి కల్పిస్తున్న,ఖర్జీ జంగాల్ పేట్ ఇసుకను వెంటనే అందుబాటులోకి తెచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ





**నంద్యాల ప్రతినిధి సెప్టెంబర్ 24 (అఖండ భూమి) :** నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా ఆర్. వెంకటరమణ మద్దూరు ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని చాపిరేవుల ప్రాదమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికముగా తనిఖీ చేయడం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో ఉన్నటువంటి ఒపి గదిని అందులో నిర్వహించుచున్న రికార్డులను, మందుల గదిని రికార్డులను, వార్డు గదిని, ల్యాబ్ ను మరియు వ్యాధినిరోదకాల గదిని అందులో ఉన్నటువంటి రికార్డులను మరియు రిపోర్టులని తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా ప్రాదమిక ఆరోగ్యకేంద్రములో బయట పరిసరాలని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా వుంచవలేనని లేనిచో కరనమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారికి మరియు వైద్య ఆరోగ్య సిబ్బందికి హెచ్చరించారు. ఈ తనిఖీలో భాగముగా ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో నిర్వహించుచున్న సెక్టార్ మీటింగ్ నకు హాజరు అవడం జరిగినది. సెక్టార్ మీటింగ్ నకు హాజరైనటువంటి సచివాలయ ఆరోగ్యకార్యకర్తలకు మరియు సూపర్వైజరి స్టాఫ్ నకు రెగ్యులర్ గా విధులు నిర్వర్తించడం లో ఎటువంటి నిర్లక్ష్యం వహించినచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది, మరియు సచివాలయ ఆరోగ్యకార్యకర్తల యొక్క నెలసరి రిపోర్టులను మరియు రికార్డులను తనిఖీ చేయడమైనది. మరి ముఖ్యంగా హెచ్ఎంఐఎస్ పోర్టల్ మరియు సి ఎస్ ఎస్ ఎమ్ పోర్టల్ నందు మాతా శిశు సంరక్షణ సేవలను ఎప్పుటికప్పుడు అప్లోడ్ చేసి మరియు ఏ ఒక్క మాతా మత్రీయు శిశు మరణం జరగకుండా మరి ముఖ్యంగా ప్రమాద సంకేత లక్షణాలున్నటువంటి గర్భవతిని సరిఅయిన సమయములో చికిత్స చేసి సరైన సమయములో ఉన్నత ఆసుపత్రికి రెఫర్ చేసి జాగ్రత్తగా పాలో అప్ చేయవలెనని ఆదేశాలు జారీచేయడమైనది. వర్షాకాలములో సురక్షితమైన మంచి నీటిని కాచి మరియు వడపోసి త్రాగవలేనని, సచివాలయ ఆరోగ్యకార్యకర్తలు గ్రామ ప్రజలకు అవగాహన కలిగించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. సిడి మరియు ఎన్ సి డి కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయవలెనని. ఆర్ బి కే ఎస్ కే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయవలెనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అంతర్జాతీయ బధిరుల దినోత్సవ వేడుకలు

**కర్నూలు సెప్టెంబర్ 24 (అఖండ భూమి) :** ఈనెల 26వ తారీకు 26.09.2024న ఉదయం 10.00 గంటలకు జిల్లా పరిషత్ మీటింగ్, జిల్లా పరిషత్ కార్యాలయం, కర్నూలు నందు జరుగుతున్నట్లు సహాయక సంచాలకులు రాయిస్ . ఫాతిమా ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ నోట్ ద్వారా తెలుపుతూఅంతర్జాతీయ బధిరుల దినోత్సవమును జిల్లా పరిషత్ మీటింగ్, జిల్లా పరిషత్ కార్యాలయం, కర్నూలు నందు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.కావున కర్నూలు జిల్లాలోని బధిరుల సంఘాల ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, బ్యాంకు ఉద్యోగులైన బధిరులు తేది: 26.09.2024న ఉదయం 10.00 గంటలకు జిల్లా పరిషత్ మీటింగ్, జిల్లా పరిషత్ కార్యాలయం, కర్నూలు నందు జరుగు అంతర్జాతీయ బధిరుల దినోత్సవమునకు హాజరు కావలసినదిగా తెలియజేశారు. అదేవిధంగా బధిరుల ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒ.డి. సౌకర్యం కలదు. కర్నూలు జిల్లాలోని బధిరులు తమ అధికారులకు తెలియచేసిపై కార్యక్రమములో పాల్గొనవచ్చునని తెలియజేశారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమం






**అఖండ భూమి సెప్టెంబర్ 25 (అఖండభూమి):** త్రిపురాంతకం మండలం మేడపి మరియు ఎండురివారిపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కె,నీరజ అధ్యక్షతన వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యం లో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుండి అమలు అవుతున్న పథకాలు అన్నదాత సుఖీభవ,భూసార పరీక్షలు, పంట నమోదు, రాయితీ పై బిందు సేద్య పరికరాలు మొదలగు అంశాలు గురించి వివరించారు. అనంతరం క్షేత్ర ప్రదర్శన నిర్వహించి పంటలలో గల చీడ పీడలను గుర్తించి వాటి యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.అనంతర రైతులకు వరి నారుమడి లో వున్న వరి నారును జీవ సిలేంద్ర నాశిని అయిన ట్రైకోడెర్మ విరిడి మరియు సుడోమోనాస్ లతో శుద్ధి చేయుట మరియు నారు కొసలు త్రుంచుట గురించి చేసి చూపించారు.ఈ కార్యక్రమములో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు,పసు సంవర్ధ సిబ్బంది,మత్స్య శాఖ సిబ్బంది,మరియు రైతులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** ఆర్మూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పెండింగ్ లో ఉన్న సీఎంఆర్ఎఫ్ చెక్కులను రేవంత్ రెడ్డి తో మాట్లాడి మంజూరు చేయించి సోమవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో బిజెపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## దడాల దుర్గాభవాని కి ఉత్తమ టీచర్ అవార్డు



**యానాం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** టీచర్స్ డే సందర్భంగా ఉత్తమ టీచర్ అవార్డు తీసుకున్న దడాల దుర్గాభవాని ఈ సందర్భంగా ఆమె భర్త వడ్డి ఏడుకొండలును కలిపి యానం శారదా విద్యానికేతన్ ఎయిడెడ్ హై-స్కూల్ విద్యార్థిని- విద్యార్థులు స్కూల్ ఉపాధ్యాయుని- ఉపాధ్యాయుల మధ్య ఘనంగా దుస్సాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించి అవార్డు పత్రాన్ని అందజేశారు. స్కూలు ప్రధాన ఉపాధ్యాయులు చిక్కాల వెంకటేశ్వర్లుని ఉపాధ్యాయ బృందం ఉత్తమ ఉపాధ్యాయుడిగా సన్మానం చేశారు,ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చిక్కాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దుర్గా భవాని 28 సంవత్సరాల నుండి స్కూలుకి సేవలను అందిస్తున్నారని హిందీ సబ్జెక్టులో తన ప్రావీణ్యత చూపుతూ అందరి యొక్క మన్ననలు పొందారని తక్కువ సెలవులు పెడుతూ ఎక్కువగా పిల్లలతోనే ఉంటారని అన్నారు.ఏడుకొండలు మాట్లాడుతూ అవార్డు తీసుకోవాలంటే ఎంతో క్రమశిక్షణ పట్టుదల ఎంతో ఓర్పు ఉండాలని స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ ఉమామహేశ్వరరావు, శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయుని-ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని-విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యం గా ఉంటాం సూపర్వైజర్ పద్మజ



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** పౌష్టికాహారంతో వ్యాధులు దూరం అవుతాయని ఐసీడీఎస్ సూపర్ వైజర్ పద్మజ తెలిపారు. మంగళవారం యర్రగొండపాలెం మండలంలోని ఎర్రగొండపాలెం బీసీ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు.తల్లులకు పౌష్టికాహారం పట్ల అవగాహన కల్పించారు. పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా వ్యాధినిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల న్యూట్రి గార్డెన్ లలో ఆకుకూరలు పెంచాలని చెప్పారు.ఆకుకూరలు ద్వారా ఐరన్,మినరల్స్, విటమిన్స్ లభిస్తాయని తెలిపారు.అనంతరం పౌష్టికాహార ప్రాముఖ్యతను .ఆ తర్వాత అంగన్వాడీ కేంద్ర .ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తల,ఆయలు, గర్భిణీలు,బాలింతలు, బాలికలు, అంగన్వాడి వర్కర్ మల్లేశ్వరి, రామ సుబ్బమ్మ, శంషాద్, అంగన్వాడి కోటేశ్వరి, సి పద్మ, నసీమా, రామ కుమారి, విజయలక్ష్మి, శాంతి బాయి, శివ పార్వతి, తిరుపాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్... ట్రాఫిక్ ... ట్రాఫిక్







### పట్టించుకోని పాలకులు అధికారులు..
### ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..

**వెల్దుర్తి సెప్టెంబర్ 24 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణమునందు ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి జనాభా పెరగడంతో దానికి తోడు వాహనాల రద్దీగా వెళ్లడంతో ట్రాఫిక్ సమస్యలు మొదలయ్యాయి. సంబంధిత అధికారులు పాలకులు ట్రాఫిక్ పై దృష్టి సారించడం లేదని విమర్శలు లేకపోలేదు. డోన్ గెట్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు.. వెల్దుర్తి పాత బస్టాండ్ నుండి.. రామళ్లకోట రోడ్డు బ్రిడ్జి వరకు ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. వాహనాలు దుకాణాల ముందు నిలుపుదల చేయడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా జరిలమవుతుంది. దుకాణాల ముందు చిరు వ్యాపారులను ఏర్పాటు చేయడంతో ట్రాఫిక్ జటిలమైంది. కొన్ని దుకాణాలు ఆర్ అండ్ బి రోడ్డులో ఉండడమే కాక వాటి ముందు చిరు వ్యాపారులకు అనుమతులు ఇచ్చి కాసులకు కక్కుర్తి పడుతూ ట్రాఫిక్ సమస్యలు లేవనెత్తుతున్నారని విమర్శలు లేకపోలేదు. దీనికి తోడు జనాభా పెరగడం రోడ్డు వెలగల్పు కార్యక్రమం నిర్వహించి ట్రాఫిక్ సమస్యలను తీర్చాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొండేటి చిట్టిబాబు...,

### రాహుల్ గాంధీకి షర్మిలకు కృతజ్ఞతలు తెలిపిన కొండేటి..
### గిడుగు రుద్రరాజుకు జంగా గౌతమ్ కు జిల్లా నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపిన కొండేటి....



**అమలాపురం సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా కొండేటి చిట్టిబాబును నియమించిన సందర్భంగా గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో జిల్లాలో నలు మూలల నుండి కాంగ్రెస్ నాయ కులు కార్యకర్తలు పాల్గొని అమలాపురం పట్టణ అధ్యక్షు లు ఒంటెద్దు బాబి ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరిం చారు. భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారంలో రాబోతుందనికూటమి ప్రభుత్వం త్వరలో కూలిపోతుందని కాంగ్రెస్ యొక్క ఉత్సాహాన్ని నింపి రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా స్పెషల్ స్టేటస్ వచ్చే దానికి షర్మిలారెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని చిట్టిబాబు తెలియజేశారు. కార్యక్రమంలో కొత్తూరు శ్రీనివా సరావు,కామన ప్రభాకర్ రావు,జంగా గౌతమ్, సీనియర్ నాయకులు చీకట్ల అబ్బాయ్, అయితాబత్తుల సుభాసిని, జగతా శ్రీనివాసరావు తదితర మహిళా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తండ్రి కల....భర్త ప్రోత్సాహంతో ఫలించిన ప్రతిభ

### మహిళ విభాగంలో 4 వ ర్యాంకు తో ఉద్యోగం సాధించిన మందుల సరిత



**తిరుమలగిరి సెప్టెంబర్ 25 (అఖండభూమి) :** తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి చెందినటువంటి మందుల సరిత హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా మంచి ప్రతిభను కనబరిచారు. యాదాద్రి జోన్ 211వ ర్యాంకు, కమ్యూనిటీ మహిళ విభాగంలో 4ర్యాంకు తో ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. ప్రభుత్వం ఉద్యోగంలో స్థిరపడాలన్న తండ్రి కలను నెరవేర్చారు.గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద కుటుంబంలో జన్మించి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పీజీ , బీఈడీ చేసి ఉన్నత చదువులను పూర్తి చేశారు.అన్నయ్య గెజిటెడ్ హెచ్ఎం గా భర్త ఎస్జీటీగా పనిచేస్తున్నారు వారి ప్రేరణతో ప్రభుత్వ ఉద్యోగం సాధించి సమాజ సేవ చేయాలన్న తపనతో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ప్రిపేర్ అయ్యింది.2009లోనే శాలిగౌరారం మండలంలోని మాధవరం కలాన్ గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా మూడేళ్లు పని చేశారు. ఉద్యోగం చేస్తూనే చదువు కొనసాగించారు. 2018 నుంచి వివిధ ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతూ రెండు మార్కులతో ఎస్సై ఉద్యోగాన్ని కోల్పోయారు అయినా పట్టు విడవకుండా చదివి భర్త ప్రోత్సాహంతో, ఉద్యోగం సాధించి తండ్రికలను నెరవేర్చారు.

## శిక్షణ కన్నా సాధన గొప్పది శాసనసభ్యులు ఆనందరావు




**అమలాపురం సెప్టెంబర్ 25 (అఖండభూమి):** విద్యార్థుల లో నైపుణ్యతను పెంచే క్రీడలు చాలా అవసరమ ని శిక్షణ కన్నా సాధన చాలా గొప్పదని సాధన ద్వారానే ఏకలవ్యుడు విలువిద్యలో నేర్పరి అయ్యాడని అమలా పురం ఎం ఎల్ ఏ అయితా బత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం నియోజక స్థా యి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అధ్వర్యంలో బాలికల బాలుర సెలక్షన్ ఆటలు పోటిలను గొల్లవిల్లి జడ్ పి హైస్కూలు గ్రౌండ్ నందు మంగళవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ ఆనందరావు మాట్లాడుతూ ఇదే గ్రౌండ్ లో ప్రతీ శివరాత్రికి ఇంటర్నేషనల్ స్థాయిలో జరిగే వాలీబాల్ పోటీలు వైసిపి పాలనలో నిలిచి పోయాయని వాటిని పునః ప్రారంభించడం జరుగుతుంద న్నారు.యస్ యానంగ్రామంలో కోటి రూపాయలతో పర్యాటక కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని మహిళా బీచ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నా రు. ఎం ఎల్ సి ఇళ్ల వేంకటేశ్వ రరావు మాట్లాడుతూ విద్యా ర్థులకు క్రీడలు చాలా అవసర మని విద్యతో పాటు సాధన ఆవసరమన్నారు.ఈ కార్య క్రమంలో జడ్ పిటిసి గెద్దం సంపదరావు, టిడిపి నాయకు లు మెట్ల రమణబాబు,మాజీ జడ్ పిటిసి దేశంశెట్టి లక్ష్మి నారాయణ,పెచ్చెట్టి చంద్ర మౌళి,రవణం మధు,లంకే వెంకటరమణ,కంకటాల రాంబాబు,సర్పంచులు సమైక్య అధ్యక్షులు కడిమి చిన్నవరాజు,ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ,సర్పంచ్ జొన్నాడ దుర్గ,అరిగెల వెంకట ముసలయ్య,తహాశిల్దార్ వి దివాకర్,ఎం ఇఒ సత్య ప్రసాద్, హెచ్చ్ ఎం లంకరాణి,పి ఇ టిలు జి గణేశ్వర రావు,బి వి ఎస్ మూర్తి,ఎం జి రామారావు, కె ఈశ్వర రావు,కె మధు,వై సంజీవయ్య,పి డి ఆర్గనైజింగ్ కార్యదర్శి జి ఫణికుమార్,జి సరస్వతి,పి వినాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సంక్షిప్త సవరణకి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫార్మ్ లను 100 శాతం పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, సెప్టెంబర్ 24 : (అఖండ భూమి) :** ప్రత్యేక సంక్షిప్త సవరణకి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫార్మ్ లను 100 శాతం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఈఆర్ఓ లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్పెషల్ సమ్మరీ రివిజన్ అంశం పై ఈఆర్ఓ, ఏఈఆర్ఓ లతో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక సంక్షిప్త సవరణకి సంబంధించి పెండింగ్ లో ఉన్న ఫార్మ్ లను త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని, అదే విధంగా ప్రతి ఫార్మ్ డిస్పోజల్ కి రికార్డు మెయింటైన్ చేయాలని ఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు. ఇంటింటి వెరిఫికేషన్ లో జిల్లా సగటు 98.31 శాతం ఉంటే ఆదోని అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం ఇంకా 94.73 శాతం పూర్తయిందని, ఇందులో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను సూచించారు. అదే విధంగా మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా పెండింగ్ లో ఉన్న ఇంటింటి వెరిఫికేషన్ ను త్వరగా పూర్తి చేయాలన్నారు. డెమోగ్రాఫిక్ సిమిలర్ ఇంట్రెస్ట్ (డి ఎస్ ఈ) కి సంబంధించిన డిస్పోజల్ లు ఎక్కువగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా త్వరితగతిన పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని ఈఆర్ఓ లను కలెక్టర్ ఆదేశించారు. 7 రోజులకు పైగా ఉన్న అప్లికేషన్లను వెంటనే డిస్పోజ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రేషనైజేషన్ ఆఫ్ పోలింగ్ స్టేషన్స్ ఎక్కడైనా అవసరం ఉంటే వాటి వివరాలను కూడా వెంటనే పంపించాలని ఈఆర్వోలను కలెక్టర్ ఆదేశించారు. డెత్ కేసులకు సంబంధించి వారి కుటుంబ సభ్యుల నుండి ఫార్మ్ 7 తెప్పించుకుని పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే క్లియర్ చేయాలన్నారు. టెలి కాన్ఫరెన్స్లో జాయింట్ కలెక్టర్, పాణ్యం అసెంబ్లీ ఈఆర్వో డా.బి.నవ్య, ఆదోని సబ్ కలెక్టర్, ఆదోని అసెంబ్లీ ఈఆర్వో మౌర్య భరద్వాజ్, కర్నూలు అసెంబ్లీ ఈఆర్వో రవీంద్రబాబు, పత్తికొండ అసెంబ్లీ ఈఆర్వో రామలక్ష్మి, కోడుమూరు అసెంబ్లీ ఈఆర్వో శేషీ రెడ్డి, ఎమ్మిగనూరు అసెంబ్లీ ఈఆర్వో నాసర రెడ్డి, మంత్రాలయం అసెంబ్లీ ఈఆర్వో విశ్వనాథ్, ఆలూరు అసెంబ్లీ ఈఆర్వో రాము నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

# ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన లైంగిక దాడి



జిల్లా కేంద్రంలో జీవదాన స్కూల్ లో ఆందోళన







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల జీవధాన్ ఉన్నతపాఠశాలలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాఠశాలలో చదువుతున్న ఆరేళ్ల చిన్నారిపై అదే పాఠశాలకు చెందిన పీఈటీ నాగరాజు లైంగికదాడి చేశాడ, లైంగిక దాడికి పాల్పడ్డాడు ? అనే కోణంలో పోలీసులు ,చిన్నారి తల్లిదండ్రులతో పాటు బంధువులు పాఠశాలలకు చేరుకొని ఆందోళన చేశారు. పాఠశాలలో శనివారం జరిగిన ఈ ఘటనతో పట్టణ పోలీసులు పీఈటీ నాగరాజు పై పోక్సో కేసు నమోదు చేశారు. ఆలస్యంగా విషయం బయటపడడంతో విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాల యాజమాన్యంతో గొడవకు దిగారు. పాఠశాలలో జరిగిన ఈ ఘటనపై నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విషయం ఆనోటా ఈనోటా వ్యాపించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకున్నారు.దాంతో గొడవ పెద్దదిగా మారింది. అనంతరం విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు పాఠశాలకు చేరుకుని ఆందోళనకారులకు మద్దతుగా నిలిచారు. ఆందోళనలో పాల్గొని ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు తరగతి గదుల్లో ఉన్న పిల్లలను బయటకు పంపడానికి ప్రయత్నించగా విద్యార్థులు భయంతో వణికిపోయారు. పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి ఆందోళనకారులను సముదాయించినా వినకపోవడంతో కాసేపటికి డీఎస్పీ నాగేశ్వర్ రావు అక్కడికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. మధ్యాహ్నం భోజన సమయం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలకు లంచ్ బాక్సులు తీసుకుని పాఠశాలకు రావడంతో వారిలో ఆందోళన మొదలైంది. పాఠశాలలో జరిగిన ఘటనతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. విద్యార్థి సంఘాల ఆందోళనలో తల్లిదండ్రులు కూడా పాల్గొనడంతో పాఠశాలలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది.పాఠశాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీస్ ఫోర్స్ పాఠశాలకు చేరుకుంది. పాఠశాలలో ఉద్రిక్తత నేపథ్యంలోవిద్యార్థులను బయటకు పంపించారు. దాంతో వారు ఆందోళనలో భాగస్వామ్యం అయ్యారు. వి వాంట్జస్టిస్ అంటూ నినాదాలు చేశారు. విద్యార్థి సంఘాలు,తల్లిదండ్రులు, ప్రిన్సిపాల్ రూంలోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. జీవధాన్ పాఠశాలలో ఆందోళనకారులను పోలీసులు ఎంత సముదాయించినా వినిపించుకోలేదు. దాంతో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు విసరడంతో కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తలకు గాయమైంది. సీఐతో పాటు పట్టణ ఎస్సై రాజారాం, లింగంపేట ఎస్సై, పలువురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. దాంతో పోలీసులు ఆందోళనకారుపై లాఠీఛార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. పరిస్థితిని పోలీసులు అదుపులోకి తెచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరెడ్డి, జిల్లా ఎస్పీ సింధుశర్మలు బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు ఆందోళన విరమించారు.

**ఫోటో రైట్ అప్:** ఆందోళన కారుల చేతిలో గాయాలైన పట్టణ ఎస్సై రాజారామ్

బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ పీఈటి నాగరాజు పై కఠిన చర్యలు తీసుకోవాలని, జీవదాన్ పాఠశాల ముందు కూర్చున మునిసిపల్ చైర్ పర్సన్ గడ్డం ఎందుకు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి. జీవదాన్ పాఠశాల ముందు భాద్యులకు న్యాయం చేయాలని కోరుతూ బైఠయించిన విద్యార్థి సంఘాల నాయకులు.

# అసత్య ప్రచారాల్ని ప్రజలు నమ్మొద్దు నిజాన్ని తెలుసుకుని రాయాలి






నిజాన్ని తెలుసుకుని రాయాలి..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 24 (అఖండ భూమి):** తాము ఎంతో కష్టపడి మెడిసిన్ చదివి ప్రజలకు సేవ చేసేందుకే ప్రజల్లోకి వచ్చామని ఐఎంఏ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పలువురు డాక్టర్లు పేర్కొన్నారు. ఈనెల 22 తారీఖున అపెక్స్ ఆసుపత్రిలో డాక్టర్లు, వైద్య సిబ్బంది వైద్యం చేయించుకోవడానికి వచ్చిన వారిపై దాడి చేసి, వేసిన కుట్లు తొలగించి కొట్టి బయటకు పంపించారని కొన్ని పత్రికల్లో రాశారని అందుకు తాము ఎంతో మానసిక వేదన గురి అయ్యామని ఆసుపత్రి డాక్టర్ నవీన్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ఆ వార్తల్లో ఎంత మాత్రం నిజం లేదని, ఈనెల 22 న శనివారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఎం శ్రీనివాస్ అనే వ్యక్తి అతని మిత్రులు ఎక్కువ మోతాదులో మద్యం సేవించి ద్విచక్ర వాహనం పై నుండి పడి తీవ్ర రక్తస్రావం జరగగా, చికిత్స కొరకు తమ అపెక్స్ హాస్పిటల్కు వచ్చారని, వారు హాస్పిటల్కు రావడంతోనే డ్యూటీ డాక్టర్ తో వైద్య సదుపాయం కల్పించి, వారికి అంటిన మొత్తం రక్తాన్ని శుభ్రపరచి ప్రథమ చికిత్స అందించి కట్టు కట్టడం జరిగిందని, కుట్లు వేసుకోవడానికి పేషెంట్ సహకరించకుండా డాక్టర్ని, నర్స్ తో పాటు స్టాఫ్ ను అసభ్యకరంగా ప్రవర్తించి, నానా బూతులు తిడుతూ, అసభ్య పదజాలం వాడుతూ హాస్పిటల్ నుండి బయటకు వెళ్లి మరొక హాస్పిటల్ కి వెళ్ళారని, అక్కడ అలాగే అసభ్యకరంగా ప్రవర్తించడంతో హాస్పిటల్స్ సిబ్బంది బయటకు పంపించడంతో తిరుజి మరల అపెక్స్ హాస్పిటల్ పైకి వచ్చి డోర్ మూసివేసి కుర్చీలను ఎత్తివేస్తూ హాస్పిటల్స్ సిబ్బందినీ అసభ్యకరంగా తిడుతూ, దాడి చేశారన్నారు. తాము శ్రీనివాస్ అనే పేషెంట్ కు ఎలాంటి కుట్లు వేయలేదు, తీయలేదని డబ్బులు కూడా ఎలాంటి ఇబ్బంది పెట్టలేదు అన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై, శ్రీనివాస్ వారిపై, అతని మిత్రుల పైన కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. వార్తలు రాసే ముందు జర్నలిస్టు మిత్రులు ఎవరు చెప్తే వారిది నమ్మి వార్తలు రాయకూడదని, నిజాలు తెలుసుకొని రాయాలని ఈ సందర్భంగా విలేకరులను కోరుతున్నామన్నారు. విలేకరులు అంటే మాకు మంచి అభిప్రాయం ఉందని ఇకముందు ఏ విషయమైనా నిజాన్ని తెలుసుకుని రాయాలన్నారు. ఈ సమావేశంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమణ, జిల్లా కార్యదర్శి డాక్టర్ అరవింద్ గౌడ్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ వెంకటేశ్వర గౌడ్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్, డాక్టర్ వెంకట్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వరద సేవలు అందించిన 10 పోలీస్ స్టేషన్లు ఎంపిక




### మూడవ స్థానంలో బెల్లంపల్లి 1టౌన్ పోలీస్ స్టేషన్




**బెల్లంపల్లి సెప్టెంబర్ 24(అఖండ భూమి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య,అలాగే వారి పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏదైనా సమస్యలతో పోలీస్ స్టేషన్ లకు వచ్చిన బాధితులతో మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను విని చట్టపరిధిలో పరిస్కారించడం, వారికి పోలీస్ ఎల్లప్పుడూ ఉంటుందని నమ్మకం కలిగేలా చేయడం వలన ప్రజల ఆన్లైన్ ఫీడ్ బ్యాక్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సత్వర సేవలు అందించడం లో 10 పోలీస్ స్టేషన్ లను ఎంపిక చేయగా,బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మూడవ స్థానం పొందడం జరిగింది. సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.ఐజీ అభినందించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# బంగారం వెండి ధరలకూ రెక్కలు కారణమిదే



దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధర ధగధగ మెరిసింది. శుక్రవారం ఒక్కరోజే దేశ రాజధాని ఢిల్లీలో తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.1,200 వృద్ధి చెంది రూ.75,550లకు చేరుకుంది. గ్లోబల్ మార్కెట్లతోపాటు దేశీయంగా కొనుగోళ్ల మద్దతు లభించడంతో బంగారం ధర భారీగా పెరిగింది. మరోవైపు వరుసగా నాలుగో సెషన్‌లో కిలో వెండి ధర రూ.2000 పుంజుకుని రూ.89 వేల మార్కుకు చేరుకున్నది. గురువారం కిలో వెండి ధర రూ.87 వేల వద్ద స్థిర పడింది. కీలక వడ్డీరేట్లు తగ్గిస్తూ వచ్చే వారం యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయం తీసుకుంటుందన్న అంచనాల మధ్య బంగారం, వెండి ధరలకు రెక్కలు వచ్చాయి. ఫెస్టివల్ సీజన్ కావడంతోపాటు పెండ్లిండ్ల సీజన్ కావడంతో బంగారం, వెండి ఆభరణాల కోసం కస్టమర్ల నుంచి మద్దతు లభించింది.బంగారం, వెండిలపై దిగుమతి సుంకం 15 నుంచి ఆరు శాతానికి తగ్గిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో ప్రతిపాదిస్తూ గత జూలైలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన తర్వాత బంగారం తులం ధర రూ.5000 తగ్గి రూ.71,050లకు చేరుకున్నది. తర్వాత యూఎస్ ఫెడ్ రిజర్వ్ నిర్ణయంపై అంచనాలు, దేశీయంగా పండుగలు %-% పెండ్లిండ్ల సీజన్ కావడంతో తిరిగి బంగారం ధర పెరుగుతున్నది.మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ బంగారం ధర 0.74 శాతం వృద్ధితో 2599.70 డాలర్లు పలికింది. ఔన్స్ వెండి ధర 30.47 డాలర్ల గరిష్టానికి దూసుకెళ్లింది. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ వడ్డీరేట్లు తగ్గించడంతోపాటు డాలర్ ఇండెక్స్ బలహీన పడటంతో వెండి ధర మూడు వారాల గరిష్ట స్థాయికి పెరిగింది.

# ఫైనాన్షియల్ గోల్స్ సాకారం కావాలంటే ఈ అడ్డంకులను అధిగమించాల్సిందే



ప్రతీ ఒక్కరికీ వారివారి ఆర్థిక లక్ష్యాల సాధనకు నగదే ప్రధానం. కానీ ఆ నగదు పొదుపు విషయంలో అనేక అడ్డంకులు వస్తున్నాయి. అందుకే పట్టుదల, క్రమశిక్షణ, సరైన వ్యూహాలుండాలి. అప్పుడే ఫైనాన్షియల్ గోల్స్ సాకారం కాగలవు. అసలు ఆర్థిక లక్ష్యాల సాధనను ఏవి పక్కదారి పట్టిస్తున్నాయో చూస్తే..

**క్రమశిక్షణారాహిత్యం**

క్రమశిక్షణ లేకపోవడం వల్ల ఆర్థిక లక్ష్యాల సాధన జటిలంగా మారుతుంది. ఉదాహరణకు మార్కెట్‌లో కొత్త స్మార్ట్‌ఫోన్ కనిపించిందని, ఇప్పుడున్న ఫోన్ బాగున్నా కొనేయడం అక్షరాలా దుబారానే. అలాగే అనవసరపు టూర్లతోనూ లేనిపోని ఖర్చే. ఇలాంటివన్నీ చాపకింద నీరులా మీ ఆర్థిక లక్ష్యాలను దెబ్బతీస్తాయని మరువద్దు.

**ద్రవ్యోల్బణం**

ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకొని మన ఆదాయాలను పెంచుకుంటూపోవాలి. లేకపోతే మన సంపాదన, పొదుపును పెరిగే ధరలు మింగేస్తాయి. అది పిల్లల చదువుకయ్యే ఖర్చులు కావచ్చు లేదా మనం కొనాలనుకునే ఇల్లు కావచ్చు ఏదైనాసరే రోజులు గడుస్తున్నకొద్దీ మరింత ఎక్కువగా నగదును పెట్టాల్సి వస్తుందని మరువద్దు.

**అత్యవసరాలు**

జీవితంలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేం. ముఖ్యంగా వైద్యవసరాలు ఎలా ఉంటాయో కూడా తెలియదు. అనుకోని ఆరోగ్య సమస్యలతో కూడా ఆర్థిక లక్ష్యాలు దెబ్బతింటాయి.

**మార్కెట్ ఒడిదొడుకులు**

మార్కెట్‌లో నెలకొనే ఒడిదొడుకులు కూడా ఆర్థిక లక్ష్యాలకు ఆటంకమే. పెట్టిన పెట్టుబడుల్లో రాబడులు తగ్గి అనుకున్న స్థాయిలో నగదు సమీకరణలు కష్టమవుతాయి. కాబట్టి మన చేతిలో లేనివాటికి మనం ఏమీ చేయలేం. ఉన్నవాటికైనా జాగ్రత్తతో ముందుకెళ్తే అనుకున్నది సాధిస్తాం.

# ఇంటికీ బీమా రక్షణ

గృహమే కదా స్వర్గసీమ అన్నారు పెద్దలు. మరి ఆ ఇంటికీ రక్షణ ఉండాలి కదా. అందుకే ఇండ్లకూ ఇన్సూరెన్స్‌లొచ్చేశాయ్. గృహ బీమాను ప్రాపర్టీ ఇన్సూరెన్స్ లేదా హోమ్ ఓనర్ ఇన్సూరెన్స్‌గా కూడా పిలుస్తారు. ఎక్స్‌టీరియర్-ఇంటీరియర్ డ్యామేజీలకు కవరేజీనిస్తుంది. ఇంట్లోని వస్తుసామాగ్రికి కూడా బీమా రక్షణ లభిస్తుంది. ఇంట్లో దురదృష్టవశాత్తూ జరిగే ఏదైనా ప్రమాదాలకూ వర్తిస్తుంది. హోమ్ ఇన్సూరెన్స్ సదుపాయాన్ని ఎస్బీఐ, శ్రీరామ్ జనరల్, బజాజ్ అలియాంజ్, భారతీ యాక్సా, రాయల్ సుందరం, రిలయన్స్, రహేజా క్యూబీఈ, ఓరియంటల్, న్యూ ఇండియా అష్యూరెన్స్, నేషనల్ ఇన్సూరెన్స్, ఫ్యూచర్ జనరాలీ, చోళమండలం వంటి సంస్థలు అందిస్తున్నాయి. ఇండ్ల యజమానులు, అద్దెకుండేవారు ఈ బీమాను తీసుకోవచ్చు. కొన్ని సంస్థలు హౌజింగ్ సొసైటీలకూ బీమాను కల్పిస్తున్నాయి. తీవ్రవాదుల దాడి, భూకంపాల్లో ధ్వంసమైనా బీమాను ఇస్తామని మరికొన్ని సంస్థలు ప్రకటిస్తున్నాయి.

**కవరేజీ ఇలా..**

షరతులు, ప్రీమియంలనుబట్టి ఆయా సంస్థలు.. అగ్ని ప్రమాదాలు, డాక్యుమెంట్ల నష్టం, దొంగతనాలు, గృహోపకరణాల డ్యామేజీ, వ్యక్తిగత ప్రమాద బీమా, అద్దె ఎగవేత, పెంపుడు జంతువుల సంరక్షణ, ఇల్లు పూర్తిగా దెబ్బతింటే ప్రత్యామ్నాయ వసతి ఖర్చులు, బ్యాగేజీ నష్టం, థర్డ్ పార్టీ-ఎంప్లాయ్ లయబిలిటీస్, ఎలక్ట్రికల్ ఫెయిల్యూర్ కవరేజీలను అందిస్తున్నాయి. ఇంట్లోని విలువైన ఎలక్ట్రిక్-ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫర్నీచర్, ఆభరణాలకూ బీమా కవరేజీ ఉంటుంది. ప్రకృతి విపత్తుల్లో ధ్వంసమైనా, అల్లర్లతో ప్రభావితమైనా ఇన్సూరెన్స్‌ను పొందవచ్చు. ఒకవేళ గృహ రుణం పరిధిలో ఇల్లు ఉన్నైట్టెతే ప్రీమియంలు అధికంగా ఉంటాయి.

**పాలసీ కాలపరిమితి**

గృహ బీమా పాలసీలు దీర్ఘకాలానికిగాను కొనుక్కోవచ్చు. అలాగే కనిష్టంగా ఏడాది కాలపరిమితితో కూడా తీసుకోవచ్చు. ఇండిపెండెంట్ హౌజ్‌లు, అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లకు అనుగుణంగా ఈ పాలసీల కవరేజీని ఎంచుకోవచ్చు. నివాస ప్రాంతాన్నిబట్టి, పాలసీ వ్యవధి ఆధారంగా ప్రీమియంలుంటాయి. అయితే వాటిల్లిన నష్టానికి కారణం ఉద్దేశపూర్వక చర్యేనని తేలితే బీమా వర్తించదు.

# ఆల్‌టైమ్ హైల్లో స్టాక్ మార్కెట్లు మదుపర్లూ అప్రమత్తత అవసరం

దేశీయ స్టాక్ మార్కెట్లు ఆల్‌టైమ్ హైల్లో కదలాడుతున్నాయి. మదుపరులు పెట్టుబడులకే పెద్దపీట వేస్తున్నారు. గత వారం ట్రేడింగ్‌లో శుక్రవారం ఒక్కరోజే సెన్సెక్స్ 1,360, నిఫ్టీ 375 పాయింట్లు పెరిగాయి. ఈ క్రమంలోనే వారం మొత్తంగా సూచీలు భారీగానే ఎగిశాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,653.37 పాయింట్లు ఎగబాకి తొలిసారి 84వేల మార్కును దాటి ఆల్‌టైమ్ హై 84,544.31 వద్ద నిలిచింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 434.45 పాయింట్లు ఎగిసి మునుపెన్నడూ లేనివిధంగా 25,790.95 దగ్గర ముగిసింది.ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందంటూ మెజారిటీ నిపుణులు సూచిస్తున్నారు. సూచీలు ఆల్‌టైమ్ హైల్లో ఉన్న విషయాన్ని వారు గుర్తుచేస్తున్నారు. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిణామాలు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ ఈ వారం కూడా భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి ఎదురైతే నిఫ్టీకి 25,400 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 25,200 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం 26వేల మార్కును నిఫ్టీ తాకవచ్చు. 26,100-26,400 మధ్యకు వెళ్లవచ్చని కూడా చెప్తున్నారు.

# బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు సన్మానం




**వెల్దుర్తి సెప్టెంబర్ 24 (అఖండ భూమి) :** మండల కేంద్రమైన వెల్దుర్తి తాసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం బదిలీపై వెళ్లిన వీఆర్వోలు టి రామకృష్ణ, మద్దిలేటి లకు తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ ఆధ్వర్యంలో సిబ్బంది సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగులంతా బదిలీపై వెళ్తున్న వీఆర్వోలను సెండ్ ఆఫ్ చేయడం జరిగింది. టీ రామకృష్ణ మద్దిలేటి వెల్దుర్తి నుండి కల్లూరు మండలం బస్తిపాడు గ్రామానికి బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్నా సందర్భంగా వెల్దుర్తి తహసీల్దార్ అయిన చంద్ర శేఖర్ వర్మ, డిప్యూటీ తాసిల్దార్ ధనుంజయ రెడ్డి, ఆర్ ఐ మస్తాన్, జూనియర్ అసిస్టెంట్స్ మేరీ, రష్మిత, వీఆర్వోలు అయిన రమణ రెడ్డి,ప్రసాద్ బాబు, ఏళ్లకృష్ణ, మౌళాలి, ఉమ్మన్న, కేకే మద్దిలేటి, జయేంద్ర, పద్మ, వాణి, ఉమ, ప్రతాప్ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# ఆటో కార్మిక నాయకులు అధ్యక్షుడిగా ఊటాల వెంకటేష్

### కార్యదర్శిగా మోకా శ్రీను...





**అమలాపురం (అఖండభూమి):** అంబేద్కర్ కోనసీమ ఆటో కార్మిక సంక్షేమ సంఘం అమలాపురం జనరల్ బాడీ సమావేశంది. మంగళవారం ఉదయం 11 గంటలకు స్థానిక బండి వారి పేటలో గల కమ్యూ నిటీ హాల్లో ఉటాల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. మొదట ఎత్తు రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన గా బయలుదేరి ఆ మహనీయునికి పూలదండలు అలంకరించి ఇటీవల ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు అంబే ద్కర్ ఫ్లెక్స్ ను అవమానకరం గా తొలగించడం పై కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఒక దళిత ప్రొఫెసర్ ని అవమానించడం వినాయక చవితి నిమజ్జనంలో భాగంగా రోడ్డుపై వెళ్తూ పక్కనే ఉన్న దళిత పేట పై దాడి చేయడం వంటి సంఘటనలను ఖండి స్తూ వెంటనే వీరిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయా లని డిమాండ్ చేశారు.అనంత రం నూతన కమిటీ ఎన్నుకోబ డింది. గౌరవ అధ్యక్షులుగా కాశి కరుణాకర్,గౌరవ సలహాదారు గా ఈతకోట బాలాజీ.అధ్యక్షు లుగా ఉటాల వెంకటేష్,ఉపా ధ్యక్షులుగా చెల్లూరి రాజేష్, జనరల్ సెక్రటరీగా మోకా శ్రీను, సహాయ కార్యదర్శిగా పల్లి నాగబాబు, కోశాధికారులుగా నెల్లి ఏడుకొండలు,అయితా బత్తుల సురేష్,కమిటీ నెంబర్స్ విప్పర్తి ఏడుకొండలు, బొంతు సత్తిబాబు, నక్కా నాగరాజు, ఊటాల త్రిమూర్తులు,ముత్తా బత్తుల నాని, బొంతు రమణ, చోడే నాగరాజు, అయితా బత్తుల దుర్గారావు ,వస్క శ్రీను, విప్పర్తి చిరంజీవి, అమల దాసు వెంకటేష్,జంగా శ్రీను, ఎన్నికయ్యారు.అధ్యక్షులు ఊటాల వెంకటేష్ మాట్లాడు తూ ఆంధ్ర ఆటోవాలా జిల్లా సంఘంలో ఉన్న అన్ని యూని ట్లలో ఉన్న ఎస్సీ ఆటో డ్రైవర్ల ను దళిత హక్కుల పోరాట సమితికి అనుబంధంగా ఉన్న దిఅంబేద్కర్ కోనసీమ ఆటో కార్మిక సంక్షేమ సంఘంలో సభ్యులుగా ఉండి ఐక్యం గా ఉన్న ఎస్సీ ఆటో డ్రైవర్ల లో జిల్లా నాయకుడు.విభేదాలు లేపి హై స్కూల్ సెంటర్ లో ఉన్న ఎస్సీ ఆటో డ్రైవర్లు ను విడగొట్టి గల్లీ నాయకుడి కంటే హీనంగా దిగజారి



ప్రవర్తించడా న్ని ఈ సమావేశంలో తీవ్రంగా ఖండిస్తూ ఎవరెన్ని ప్రయత్నా లు చేసినా దళితులందరూ కలిసికట్టుగా ఉండాలని ఈ యూనియన్ లో ఏ యూనిట్లో ఎస్సీ కార్మికుడికైనా అన్యాయం జరిగితే వారికి న్యాయం చేయ దానికి ఎంత దూరం అయినా వెళతారని దళితులను విడ గొట్టే ప్రయత్నాలు మానకుంటే వారి ఆగ్రహానికి గురికాక తప్ప దని హెచ్చరించారు కమిటీని సమర్థవంతంగా నడిపి దళిత హక్కుల సాధనకై నిరంతరం కృషి చేస్తామని తెలియజేశారు

# ధరలు పెరుగుతున్నా నో ప్రాబ్లం సొంతిండ్ల కొనుగోలుకే కస్టమర్ల మొగ్గు



దేశ రాజధాని ఢిల్లీ-ఎన్సీఆర్ సహా దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల పరిధిలో ఇండ్ల ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. గతేడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో దేశవ్యాప్తంగా సగటున 12 శాతం ధరలు వృద్ధి చెందాయి. ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో గరిష్టంగా 30 శాతం ఇండ్ల ధరలు పెరిగాయని క్రెడాయ్, రియాల్టీ కన్సల్టెంట్ సంస్థ కొల్లియర్స్, డెటా అనలిటిక్స్ సంస్థ లియాసెస్ ఫోరాస్ సంయుక్త నివేదిక తెలిపింది.ప్రతి ఒక్కరూ సొంతింటి కల సాకారం చేసుకునేందుకు ప్రయత్నిస్తుండటంతో రియల్ ఎస్టేట్ రంగం పాజిటివ్ గా ఉందని క్రెడాయి అధ్యక్షుడు బొమన్ ఇరానీ తెలిపారు. తెలంగాణ రాజధాని హైదరాబాద్ పరిధిలో ఎస్ఎఫ్టీ ధర ఏడు శాతం వృద్ధితో రూ.10,530 నుంచి రూ.11,290లకు చేరుకుంది. గుజరాత్ లోని అహ్మదాబాద్ లో 13 శాతం ధరలు పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.6505 పలికితే ఈ ఏడాది తొలి త్రైమాసికంలో రూ.7,355లకు పెరిగింది.ఢిల్లీ తర్వాతి స్థానంలో కర్ణాటక రాజధాని బెంగళూరు నిలిచింది. బెంగళూరులో ఇండ్ల ధరలు 28 శాతం పెరిగాయి. గతేడాది జూన్ త్రైమాసికంలో ఒక ఎస్ఎఫ్టీ రూ.8688 ఉంటే 2024-25లో రూ.11,161లకు చేరాయి. పశ్చిమబెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆరు శాతం ధరలు పెరిగాయి. గతేడాది రూ.7315 పలికిన ఒక ఎస్ఎఫ్టీ.. ఈ ఏడాది రూ.7,745లకు చేరుకున్నది. ముంబై మెట్రో పాలిటన్ రీజియన్ (ఎంఎంఆర్) పరిధిలోనూ ఆరు శాతం ధరలు పెరిగాయి. ఎంఎంఆర్ పరిధిలో ఒక ఎస్ఎఫ్టీ ధర రూ.19,111 నుంచి రూ.20,275లకు చేరుకున్నది. పుణెలో ఒక ఎస్ఎఫ్టీ ధర 13 శాతం వృద్ధి చెందింది. గతేడాది రూ.8,540 పలికితే ఈ ఏడాది రూ.9,656లకు దూసుకెళ్లింది.ఇక తమిళనాడు రాష్ట్ర రాజధాని చెన్నైలో ఇండ్ల ధరలు ఫ్లాట్ గా కొనసాగుతున్నాయి. ఇండ్ల ధరలు పెరిగినా సేల్స్ లో వృద్ధి రేటు నమోదవుతుందని లియాసెస్ ఫోరాస్ ఎండీ పంకజ్ కపూర్ తెలిపారు. గత కొన్ని త్రైమాసికాలుగా ఇండ్ల మార్కెట్ ఆరోగ్యకరమైన పురోగతి సాధిస్తోందని కొల్లియర్స్ ఇండియా సీఈఓ బాదల్ యాగ్నిక్ తెలిపారు. సుస్థిరంగా వడ్డీరేట్లు కొనసాగడంతోపాటు బడ్జెట్ లో రాయితీలు ప్రకటించడంతో హౌసింగ్ మార్కెట్ పుంజుకుంటున్నదన్నారు.

# భారీ క్యాష్ పేమెంట్స్‌పై ఫోకస్ పన్ను ఎగవేతపై ఐటీ విభాగానికి సీబీడీటీ ఆదేశం

ప్రస్తుతం ఆర్థిక లావాదేవీలన్నీ డిజిటల్ మయం అయ్యాయి. ఆయా లావాదేవీల పరిధి దాటితే పన్ను భారం పడుతుంది. అన్ని లావాదేవీలకు డిజిటల్ చెల్లింపులే జరుగుతున్నా.. నగదు లావాదేవీలు గణనీయంగానే సాగుతున్నాయి. ఈ విషయమై దృష్టి సారించాలని ఆదాయం పన్ను విభాగం (%×అషీఏవ ఖఇ ఇవజుఖితీఏవత్%)ను కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (%జవత్‌తీఖిశ్రీ దీఖితీఃస శట ఇఅఱతీవష్ ఖఇవం - జదీఱ%) ఆదేశించింది. ప్రత్యేకించి హోటళ్లు, లగ్జరీ బ్రాండ్ సేల్స్, దవాఖానలు, ఐవీఎఫ్ క్లినిక్స్‌ల్లో లావాదేవీలను తనిఖీ చేయాల్సిన అవసరం ఉందని ఐటీ విభాగానికి సీబీడీటీ నొక్కి చెప్పింది. సంబంధిత వర్గాల వారికి ఇబ్బంది కలగని రీతిలో తనిఖీ చేయాలని హితవు చెప్పింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)తో పోలిస్తే పన్ను ఎగవేత వసూళ్లు పెరగాలని స్పష్టం చేసింది.హోటళ్లు, వేడుకలు నిర్వహించే బాంక్విట్ హాళ్లు, లగ్జరీ బ్రాండ్ రిటైలర్లు, ఐవీఎఫ్ క్లినిక్స్, హాస్పిటళ్లు, డిజైనర్ క్లాథింగ్ స్టోర్లలో లావాదేవీలు, ఎన్ఆర్ఐ కోటా మెడికల్ సీట్ల ఫీజు చెల్లింపులు భారీ మొత్తంలో నగదు ద్వారా జరుగుతున్నాయని ఆదాయం పన్ను విభాగం గుర్తించింది. భారీ మొత్తంలో నగదు చెల్లింపులు జరిగినప్పుడు నిబంధనలను అనుసరించడం లేదని నిర్ధారణకు వచ్చింది. రూ.2 లక్షల పై చిలుకు నగదు చెల్లింపులు జరిగితే సంబంధిత సంస్థ ఆర్థిక లావాదేవీల ప్రకటన (ఎస్టీఎఫ్)లో తప్పనిసరిగా ఆ వివరాలు నమోదు చేయాల్సి ఉందని ఐటీ శాఖ సీనియర్ అధికారులు పీటీఐకి చెప్పారు. భారీ విలువతో కూడిన వినియోగ ఖర్చు చేసిన టాక్స్ పేయర్ ను గుర్తించాల్సి ఉందని ఆదాయం పన్ను విభాగానికి సీబీడీటీ సూచించింది. నిర్దిష్ట లావాదేవీలకు ఆదాయం పన్ను చట్టంలోని 139ఏ సెక్షన్ ప్రకారం 'పాన్ కార్డు' తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది.2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్ను ఎగవేత విషయమై 1100 ప్రాంతాల్లో తనిఖీల్లో రూ.2,500 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేశామని, వాటిలో రూ.1700 కోట్ల నగదు ఉందని ఐటీ విభాగం తెలిపింది. డేటా మైనింగ్, డేటా




అనలిటిక్స్ ద్వారా పన్ను ఎగవేతకు చెక్ పెట్టాలని ఐటీ అధికారులకు సీబీడీటీ ఆదేశాలు జారీ చేసింది. భారీ మొత్తంలో పన్ను చెల్లింపుదారులను గుర్తించాల్సి ఉందని పేర్కొంది.

# షేర్లను ఒడిసిపట్టేద్దాం




ఐపీవో అలాట్‌మెంట్‌లో మీకున్న అవకాశాల్ని పెంచుకోండిలా

స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులపట్ల ఆసక్తి ఉన్న మదుపరులకు ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ఎప్పుడూ అత్యంత ప్రాధాన్యతగల అంశమే. ఎందుకంటే ఈ ఆఫర్లు అనేకానేక ప్రయోజనాలను కలిగి ఉంటాయి. అయినప్పటికీ పెద్ద ఎత్తున డిమాండ్ కారణంగా ఈ పబ్లిక్ ఇష్యూల్లో షేర్లను దక్కించుకోలేకపోతుంటారు చాలామంది. అందుకే కొన్నిరకాల మార్గాల్లో ప్రయత్నిస్తే మదుపరులు తాముల అనుకున్నది సాధించవచ్చు.

**ఇదీ సంగతి..**

దేశీయ స్టాక్ మార్కెట్లు రోజుకో రికార్డు స్థాయిని తాకుతున్నాయి. ఒకప్పుడు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్‌మెంట్‌పట్ల పెద్దగా ఆసక్తిచూపనివారే ఎక్కువ. కానీ ఇప్పుడు అంతా అమితాసక్తిని ప్రదర్శిస్తున్నారు. ఈక్విటీ పెట్టుబడులపై పెరిగిన అవగాహనే ఇందుకు కారణం. ఇక ఏదైనా సంస్థ ఐపీవోకు వచ్చినప్పుడు అందులో షేర్లను కొనాలనుకుంటే మీ కుటుంబ సభ్యులందరి పేర్లపైనా దరఖాస్తు చేసుకోవాలి. గడువులోగా ఈ పని పూర్తిచేయాలి. ఇతరత్రా విషయాలకొస్తే..



**బహుళ డీమ్యాట్ అకౌంట్లతో**

ఒకటికి మించి డీమ్యాట్ అకౌంట్ల ద్వారా పలుమార్లు దరఖాస్తు చేసుకోవడం వల్ల కూడా షేర్లను పొందవచ్చు. మీ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న డీమ్యాట్ ఖాతాలను ఇందుకు వాడుకోండి. దీనివల్ల రష్ ఎక్కువగా ఉన్నప్పటికీ దేనికో ఒకదానికి మీ షేర్ల అలాట్‌మెంట్ జరుగుతుంది. అయితే దరఖాస్తు సమయంలో మీకున్న అన్ని డీమ్యాట్ ఖాతాల వివరాలను పేర్కొనడం తప్పనిసరి.

**ఆఖరుదాకా ఆగవద్దు**

ఐపీవో వచ్చినప్పుడు గంటల వ్యవధిలోనే రష్ పెరుగుతూ ఉంటుంది. కాబట్టి సమయం ఉన్నదికదా అని ఆఖరు గంటదాకా వేచిచూడవద్దు. చాలావరకు ఐపీవోలు 2 నుంచి 5 రోజుల వ్యవధితో పబ్లిక్ ఇష్యూలకు వస్తుంటాయి. తొలిరోజే దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం. రోజులు గడుస్తున్నకొద్దీ సర్వర్లు హ్యాంగైపోవచ్చు. దీనివల్ల మీ దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉంటుంది.

**సాంకేతిక సమస్యలపై..**

దరఖాస్తు ఫారాల్లో బ్యాంక్/డీమ్యాట్ ఖాతాలు, ఇతరత్రా వివరాలను తప్పుగా పేర్కొనవద్దు. ఒకటికి రెండుసార్లు పరిశీలించి సరైన వివరాలనే ఇవ్వాలి. లేదంటే మీ అప్లికేషన్లు తిరస్కరణకు గురవుతాయి. ఐపీవోల్లో చాలావరకు బిడ్లు ఇలానే పోతుంటాయి.

**మాతృ సంస్థలకు మద్దతుగా**

మాతృ సంస్థల్లో మీకు షేర్లున్నైట్టెతే వాటి అనుబంధ కంపెనీలు ఐపీవోలకు వచ్చినప్పుడు తప్పక దరఖాస్తు చేసుకోండి. మీ విశ్వసనీయత, దీర్ఘకాలిక అంకితభావం కారణంగా షేర్ల కేటాయింపుల్లో మీకు తొలి ప్రాధాన్యత దక్కగలదు. ఉదాహరణకు ఆర్ఐఎల్‌లో మీకు షేర్లున్నైట్టెతే ఆ సంస్థకు అనుబంధంగా ఉన్న రిలయన్స్ జియో, రిలయన్స్ ఫ్రెష్, రిలయన్స్ జ్యుయెల్లర్స్ సంస్థలు ఐపీవోలకు వస్తే వాటి కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు మీకు మొదటి ప్రాధాన్యత ఉంటుంది.

**చివరగా..**

ప్రస్తుతం ఐపీవో మార్కెట్ సందడిగా ఉన్నది. అనేక రంగాల్లోని కంపెనీలు, స్టార్టప్‌లు నిధుల సమీకరణ కోసం పబ్లిక్ ఇష్యూకు వస్తున్నాయి. కాబట్టి ఈక్విటీ మార్కెట్లలో మదుపుపై ఆసక్తి ఉన్నవారు పెద్దపెద్ద సంస్థలను కాకుండా.. చిన్నచిన్న సంస్థలను ఎంచుకొంటే లాభదాయకం. నష్టాలు వాటిల్లినా పెద్దగా అవి మన పెట్టుబడులకున్న అవకాశాల్ని దెబ్బతీయవు.

**గరిష్ఠ ధరకే బిడ్డింగ్**

ఐపీవోల్లో షేర్ల ధరల శ్రేణిని గమనించే ఉంటారు. రూ.70-75, రూ.150-160, రూ.500-515 ఇలా రకరకాల బ్యాండ్లలో ఈ ధరలను ప్రకటిస్తారు. ఇందులో మీరు గరిష్ఠ ధరలకు బిడ్డింగ్ చేసినప్పుడే మీకు షేర్లను దక్కించుకోవడానికి ఎక్కువ అవకాశాలుంటాయి. ఉదాహరణకు ఐపీవో ప్రైస్ బ్యాండ్ రూ.92-97 మధ్య ఉన్నది. అప్పుడు రూ.97కు షేర్లను కొంటామని మీరు బిడ్లను దాఖలు చేయాలి. తొలి ప్రాధాన్యతగా మిమ్మల్ని పరిగణిస్తారు.

**ఒక్క లాట్‌కే దరఖాస్తు**

ఐపీవోలో అలాట్‌మెంట్ దక్కాలంటే సింగిల్ లాట్‌కే దరఖాస్తు చేసుకోవడం ఉత్తమం. అప్పుడే మీకున్న అవకాశాలు పెరుగుతాయి. సాధారణంగా చిన్న రిటైల్ మదుపరులను ప్రోత్సహించడానికి అలాట్‌మెంట్లలో వారికి తగిన ప్రాధాన్యాన్నిస్తారు. కనుక ఒక్క లాట్‌లోనే దరఖాస్తు చేసుకున్నవారికి ప్రయోజనం ఉంటుంది. ఒక్కో లాట్‌లో సాధారణంగా 100 షేర్లుంటాయి.

# క్వాడ్ వేదికగా ప్రధాని మోదీ ప్రకటన బీటెక్ విద్యార్థులకు 50 ఇండో పసిఫిక్ స్కాలర్ షిప్‌లు



క్వాడ్ కూటమి భాగస్వామ్య దేశాలు తమ దేశాల ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలు, దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యంతోపాటు అనుబంధం బలోపేతానికి అంకితమై పని చేస్తున్నామని సంకేతాలిచ్చాయి. ఇందులో భాగంగా క్వాడ్ భాగస్వామ్య దేశంగా భారత్ ప్రధాని నరేంద్రమోదీ కొత్త ఇన్షియేటివ్ ప్రారంభించారు. ఇండో-పసిఫిక్ ప్రాంత దేశాలకు చెందిన 50 మంది విద్యార్థులకు ఐదు లక్షల డాలర్ల 'క్వాడ్ స్కాలర్ షిప్' ప్రకటించారు. భారత ప్రభుత్వ నిధులతో పని చేస్తున్న ఇంజినీరింగ్ కాలేజీల్లో నాలుగేండ్ల బీటెక్ కోర్సు పూర్తి చేసే ఇండో-పసిఫిక్ ప్రాంత విద్యార్థులకు ఈ స్కాలర్ షిప్ అందిస్తారు.అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ డెలావేర్ రాష్ట్రంలోని తన సొంత నగరం విల్మింగ్టన్‌లో క్వాడ్ దేశాధి నేతలకు ఆదివారం విందునిచ్చారు. ఈ విందు సమావేశంలో ఆస్ట్రేలియా ప్రధాని అంథోనీ అల్బానీస్, భారత ప్రధాని నరేంద్రమోదీ, జపాన్ ప్రధాని కిషిద ఫుమియో, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ పాల్గొన్నారు. నాలుగో క్వాడ్ సదస్సు సందర్భంగా భాగస్వామ్య దేశాల అధినేతలు సూత్రప్రాయంగా సమావేశం అయ్యారు.

అఖండ భూమి

బుధవారం 25-09-2024

# జాతీయ ఉత్తమ నటి టబు హవా మళ్లీ?

అంధాధున్, దృశ్యం 2, భూల్ భూలయ్యా 2 వంటి కొన్ని బ్లాక్‌బస్టర్ చిత్రాల తర్వాత టబు నటించిన మరో విజయవంతమైన చిత్రం-క్రూ. కెరీర్ లో అత్యుత్తమ నట ప్రదర్శనతో జాతీయ అవార్డు విజేతగా నిలిచింది సీనియర్ నటి టబు. రెండు జాతీయ అవార్డులు, ఆరు ఫిలింఫేర్ లు అందుకున్నారు. ఉత్తరాది, దక్షిణాదిన అన్ని పరిశ్రమలకు సుపరిచితురాలైన టబుకి ప్రపంచవ్యాప్తంగా ఫాలోయింగ్ ఉంది. దశాబ్దాలుగా తనదైన నటనతో అభిమానుల హృదయాలను గెలుచుకుంది. బహుముఖ ప్రజ్ఞ .. ఎంపిక చేసుకునే బలమైన స్త్రీ పాత్రలతోను టబు పాపులరైంది. ప్రస్తుతం ఈ వెటరన్ బ్యూటీ 'క్రూ' ఘనవిజయాన్ని ఆస్వాధిస్తోంది. ఈ చిత్రంలో తనదైన అద్భుత నటప్రదర్శనకు గొప్ప ప్రశంసలు దక్కించుకుంది. ఇందులో కృతి సనన్ , కరీనా కపూర్ ఖాన్‌లతో పోటీపడుతూ టబు డామినేషన్ కొనసాగించింది. వీళ్లతో పాటు దిల్జిత్ దోసాంజ్, కపిల్ శర్మ, శాశ్వత ఛటర్జీ, కులభూషణ్ ఖర్బందా తదితరులు నటించారు. మంచి పాత్రే.. క్రూలో జాతీయ ఉత్తమ నటి టబులో సరికొత్త కోణాన్ని చూశామని అభిమానులు ప్రశంసిస్తున్నారు. సినిమాలోని కొన్ని సన్నివేశాలలో టబు నటన కడుపుబ్బా నవ్వించింది. ఇందులో గీత అనే మధ్యతరగతి యువతి పాత్రలో నటించింది టబు. ఈ పాత్రలో తనదైన అద్భుత నటనకు ప్రేక్షకులనుంచి చాలా ప్రేమను పొందుతోంది. అంధాధున్, దృశ్యం 2, భూల్ భూలయ్యా 2 వంటి కొన్ని బ్లాక్‌బస్టర్ చిత్రాల తర్వాత టబు నటించిన మరో విజయవంతమైన చిత్రం-క్రూ. ఈ సినిమాలన్నీ టబు అద్భుత నటన, మెస్మరైజింగ్ యాటిట్యూడ్ ని ఎలివేట్ చేసాయి. టబులో విభిన్నమైన కోణాన్ని అభిమానులు ఆస్వాధించారు. 34 ఏళ్ల గాయని సంపద 8343 కోట్లు తాజాగా రిలీజైన 'క్రూ' భారీ విజయం సాధించడంలో టబు పాత్ర విస్మరించలేనిది. ఈ సినిమా కేవలం మూడు రోజుల్లో 62 కోట్ల గ్రాస్ ని వసూలు చేసి సోమవారం నాటికి 70 కోట్ల క్లబ్ లో అడుగుపెట్టనుందని కథనాలొచ్చాయి. ఈ విజయంతో అభిమానుల్లో టబు క్రేజ్ ఏ రేంజులో ఉందో కూడా అర్థం చేసుకోవచ్చు. వైవిధ్యమైన జానర్లతో మెప్పించే ఏకైక బ్యాంకబుల్ నటి టబు అని చెప్పడంలో తప్పులేదు. ఈ విజయాలతో తదుపరి దర్శకనిర్మాతలు మరోసారి సీనియర్ నటి టబుతో నాయికా ప్రధాన చిత్రాలను తెరకెక్కించే ప్రణాళికకు బలం చేకూరుతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.






# ప్రభాస్ స్పీడుకు బ్రేకులు.. మంచిదేలే..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం కల్కి 2898 ఏడీ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్.. ప్రస్తుతం కల్కి 2898 ఏడీ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ జోనర్ లో యంగ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశలో ఉంది. ప్రభాస్ సరసన దీపికా పదుకొనే హీరోయిన్ గా నటిస్తుండగా.. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. బీ టౌన్ బ్యూటీ దిశా పటానీ స్పెషల్ సాంగ్ లో సందడి చేయనుంది. అయితే ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ రూపొందిస్తున్నారు. వేసవి కానుకగా మే9వ తేదీన విడుదల చేయనున్నట్లు ఇది వరకే మేకర్స్ ప్రకటించారు. 34 ఏళ్ల క్రితం.. చిరంజీవి జగదేకవీరుడు అతిలోకసుందరి రిలీజైన రోజే కల్కిని విడుదల చేయాలని భావించారు. కానీ ఇంతలో ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. మే 13వ తేదీ తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ జరగనుంది. దీంతో ఈ సినిమా వాయిదా పడుతుందని అంతా భావిస్తున్నారు. మంచి పాత్రే.. కానీ ఇప్పటి వరకు మూవీ టీమ్ సినిమా వాయిదాపై ఎలాంటి ప్రకటన చేయలేదు. అనుకున్న డేట్ కాకపోతే బాహుబలి రిలీజైన జులై 10న విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట. జులై 10వ తేదీ బుధవారం కనుక.. ఆ వారంలో ఏదో రోజు రిలీజ్ చేయాలనుకుంటున్నారట. త్వరలోనే మూవీ టీమ్ కొత్త రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేయనుందట. ఓ వైపు షూటింగ్ జరుగుతుండగా, మరోవైపు పోస్ట్ పోన్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయట.

ప్రస్తుతం ప్రభాస్ రిలాక్స్ మోడ్ లో ఉన్నారని తెలుస్తోంది. దీంతో ఈ సినిమా రిలీజ్ పోస్ట్ పోన్ అవుతుండడం పక్కా అని సమాచారం. ఇక ఈ మూవీ తర్వాత ప్రభాస్.. మారుతి డైరెక్షన్ లో రాజా సాబ్ పూర్తి చేయనున్నారు. కామెడీ కమ్ యాక్షన్ జోనర్ లో ఈ సినిమా తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. అందుకు తగ్గట్లే షూటింగ్ షెడ్యూల్ ను ప్లాన్ చేశారట.చాలా రోజులుగా ప్రభాస్ తీరిక లేకుండా చాలా స్పీడ్ గా షూటింగ్స్ లలో పాల్గొంటున్నారు. ఇక కల్కి వాయిదా ఆయన స్పీడ్ కు బ్రేకులు వేయడమే కాకుండా కాస్త విశ్రాంతి తీసుకునే టైమ్ కూడా ఇచ్చింది. ఇక కల్కి విషయానికొస్తే.. ఈ సినిమాలో భైరవ పాత్రలో ప్రభాస్ కనిపించనున్నట్లు ఇటీవల మేకర్స్ వెల్లడించారు. ప్రభాస్ పాత్ర ప్రేక్షకుల మనసులో ఎప్పటికీ నిలిచిపోతుందని స్వప్న దత్ తెలిపారు. ఈ సినిమా కోసం ఓ కొత్త ప్రపంచాన్నే దర్శకుడు నాగ్ అశ్విన్ సృష్టించారని, అందరినీ అబ్బురపరిచేలా విజువల్స్ ఉండనున్నాయని అంచనాలు ఉన్నాయి. మరి చూడాలి ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో.

# ప్రగ్యా గ్లామర్ ట్రీట్..
# అసలు ఏం తక్కువైందని?



చూడగానే అందమైన చిరునవ్వుతో ఆకట్టుకునే అతికొద్ది మంది హీరోయిన్లలో ప్రగ్యా జైస్వాల్ కూడా టాప్ లిస్టులో ఉంటుంది అని చెప్పవచ్చు. ఈ బ్యూటీ ఇండస్ట్రీలోకి వచ్చి ఏళ్ళు గడుస్తున్నప్పటికీ కూడా ఇంకా సరైన ట్రాక్ లోకి అయితే రాలేకపోతోంది. మొదట్లో కొన్ని డీసెంట్ సినిమాలతో మంచి విజయాలు అందుకున్నప్పటికీ ఆ తరువాత ఆమె చేసిన కొన్ని సినిమాలు దారుణంగా దెబ్బ కొట్టడంతో అవకాశాలు చాలా వరకు తగ్గిపోయాయి. అయితే ఈ బ్యూటీ అందం విషయంలో మాత్రం ఎప్పుడూ కూడా నిరాశపరచలేదు. ప్రతి సినిమాలో కూడా తన పాత్రకు బాగానే న్యాయం చేసింది. ముఖ్యంగా ఆమె నటించిన కంచే సినిమా అవార్డులు కూడా తెచ్చి పెట్టింది. ఇక గుంటూరోడు, నక్షత్రం, జయ జానకి నాయక లాంటి సినిమాలలో చేసిన పాత్రలు కూడా బాగానే క్లిక్ అయ్యాయి. ముఖ్యంగా 2021లో బాలయ్య బాబుతో చేసిన అఖండ సినిమా కూడా సెన్సేషన్ క్రియేట్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ బ్యూటీ కి భారీ దెబ్బ కొట్టిన సినిమాల్లో మాత్రం సన్నాఫ్ ఇండియా ఒకటి. ఈ సినిమా ఎలాంటి ఫలితాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక తర్వాత అమ్మడికి ఇండస్ట్రీలో పెద్దగా అవకాశాలు లేకుండా పోయాయి. ఇక గ్లామర్ విషయంలో మాత్రం ఎప్పటికప్పుడు తనను తాను సరికొత్తగా ప్రజెంట్ చేసుకుంటూనే ఉంది. రీసెంట్గా ఈ బ్యూటీ మునుపెన్నడు లేనంత గ్లామర్ తో మరోసారి సోషల్ మీడియాలో దర్శనమిచ్చింది. స్టైలిష్ డ్రెస్సులో ప్రగ్యా ఒకవైపు చిరునవ్వును మరొకవైపు లేగ్స్ అందాలను ప్రజెంట్ చేసిన విధానం ఫాలోవర్స్ కు మంచి కిక్ అయితే ఇచ్చింది. ఈ బ్యూటీకి ఏం తక్కువైందనే ఇండస్ట్రీలో అవకాశాలు రావడం లేదు అనే విధంగా పాజిటివ్ గా ఆమె ఫాలోవర్స్ రియాక్ట్ అవుతున్నారు. . మంచి పాత్రే.. సరైన సినిమా తగిలితే మాత్రం ప్రగ్యా టాప్ పొజిషన్లో ఉంటుంది అని మరి కొందరు వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇక చివరిగా ఈ బ్యూటీ తెలుగులో అయితే మోహన్ బాబుతో సన్నాఫ్ ఇండియా సినిమా చేసింది. ఆ తర్వాత మరో రెండు కథలు చర్చల దశలో ఉన్నప్పటికీ ఎందుకో సెట్ అవ్వలేదు. ప్రస్తుతం చేతిలో కేవలం ఒక హిందీ సినిమా మాత్రమే ఉన్నట్లుగా తెలుస్తోంది. అలాగే తమిళంలో కూడా ఒక సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. మరి ఈ గ్లామరస్ అందాలతో అమ్మడు టాలీవుడ్ లో ఏవైనా కొత్త అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.

## ఫోటో స్టోరి: సుహానా

# సిగ్గుపడితే అందం



కింగ్ ఖాన్ షారూఖ్ లెగసీని ముందుకు నడిపించేందుకు వారసురాలు సుహానా నటనలో ప్రవేశించిన సంగతి తెలిసిందే కింగ్ ఖాన్ షారూఖ్ లెగసీని ముందుకు నడిపించేందుకు వారసురాలు సుహానా నటనలో ప్రవేశించిన సంగతి తెలిసిందే. ది ఆర్చీస్ సిరీస్‌తో నటనను ప్రారంభించింది. సినీవినీలాకాశంలో సుహానా సుదీర్ఘ ప్రయాణానికి తొలి అడుగు ఇది. తదుపరి వరుస చిత్రాల్లో నటించేందుకు ఈ భామ పూర్తి ప్రిపరేషన్ లో ఉంది. ఇంతలోనే తన అభిమానులకు సోషల్ మీడియాల్లో టచ్ లో ఉంటోంది. నిరంతరం అందమైన ఫోటోషూట్లను వీడియో షూట్లను సుహానా షేర్ చేస్తోంది. తాజాగా సుహానా సోషల్ మీడియాలో షేర్ చేసిన కొత్త ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారాయి. సుహానా పూల ఫ్రాకులో చాలా అందంగా కనిపించింది. ఈ లుక్ వేసవి వైబ్‌లను ఇస్తుంది. ప్రస్తుతం సుహానా ఫోటోలు వైరల్ గా మారాయి. తన బెస్ట్ ఫ్రెండ్ అయిన అనన్య పాండే దీనిపై స్పందించింది. ఈ వేషధారణ కోసం మినిమలిస్టిక్ మేకప్ పోకర్-స్ట్రెయిట్ హెయిర్‌ను ఎంచుకుంది. సుహానా నిస్సందేహంగా చాలా అందంగా కనిపిస్తోందని అభిమానులు ఈ ఫోటోలకు కాంప్లిమెంట్లు ఇచ్చారు. ఒక రీల్‌ను పోస్ట్ చేయండి అని సుహానా స్నేహితురాలు అనన్య వ్యాఖ్యానించారు. అభిమానులు కూడా కామెంట్లు చేశారు. సుహానా సహజమైన అందగత్తె అని కూడా అభిమానులు కాంప్లిమెంట్ ఇచ్చారు. సుహానా సిగ్గు పడినా అందమే అంటూ ఒక అభిమాని వ్యాఖ్యానించగా.. సుహానా సొగసు చూడతరమా? అంటూ ఒక అభిమాని కొంటెగా వ్యాఖ్యానించాడు. సుహానా ఖాన్ తన మొదటి ఫీచర్ ఫిల్మ్ కోసం సిద్ధ మవుతోంది. ఇది కచ్చితంగా భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ అని కూడా తెలుస్తోంది. సుహానా ఖాన్ తన తదుపరి చిత్రంలో కింగ్ ఖాన్ తో కలిసి కనిపిస్తుందని తెలుస్తోంది. ఈ చిత్రానికి సుజోయ్ ఘోష్ దర్శకత్వం వహించనున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ యాక్షన్‌ను పర్యవేక్షించనున్నారు. తాజా సమాచారం ప్రకారం.. ఈ సినిమా ఈ ఏడాది మేలో సెట్స్ పైకి వెళ్లనుంది.

## బంగారం స్మగ్లర్ రజనీకాంత్‌ని

# వెంటాడే సింబా?



సూపర్ స్టార్ రజనీకాంత్ ఈసారి రజనీ కోసం ఒక సరికొత్త నేపథ్యాన్ని ఎంపిక చేసుకుని ప్రయోగం చేస్తున్నాడని సమాచారం. కథానాయకుడు ఒక బంగారం స్మగ్లర్.. కానీ ఓవర్ నైట్ లో అతడు బంగారాన్ని తీరాలు దాటించేయాలి.. దోచేయాల్సిందంతా దోచేయాలి. కానీ అతడు ఆ పని చేయగలిగాడా లేదా? ఒక రాత్రి కోసం దొంగతనాలపై ప్రభుత్వ జీవోని ఎన్ క్యాష్ చేసుకున్నాడా లేదా?.. ఇలాంటి ఒక వెరైటీ కథతో లోకేష్ కనగరాజ్ సినిమా తీస్తున్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. సూపర్ స్టార్ రజనీకాంత్ ఈసారి రజనీ కోసం ఒక సరికొత్త నేపథ్యాన్ని ఎంపిక చేసుకుని ప్రయోగం చేస్తున్నాడని సమాచారం. రజనీ- లోకేష్ కనగరాజ్ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ ఇప్పటికే సోషల్ మీడియాలో హల్ చల్ చేసింది. టైటిల్ ని ఈ నెలలో ప్రకటించాల్సి ఉండగా, అంతకుముందే కథంతా లీక్ అయిపోతోంది. లోకేష్ కనగరాజ్ లియో చిత్రాన్ని హాలీవుడ్ సినిమా స్ఫూర్తితో రూపొందించగా, ఇప్పుడు రజనీ సినిమాని కూడా హాలీవుడ్ లో తెరకెక్కిన ఓ సినిమా స్ఫూర్తితో రూపొందిస్తున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి. బంగారం స్మగ్లింగ్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రజనీ స్మగ్లర్‌గా, డాన్ గా నటిస్తున్నట్లు సమాచారం. - ఆస్కార్ పేజీలో ఏకైక భారతీయ నటి కొన్ని నెలల క్రితం తలైవర్ 171లో కింగ్ ఖాన్ షారుఖ్‌కు లోకేష్ కనగరాజ్ ఒక ముఖ్యమైన పాత్రను ఆఫర్ చేసినట్లు బాలీవుడ్ మీడియాలో కథనాలు పేర్కొన్నాయి. అయితే హిందీ ఖాన్ ఆ ఆఫర్‌ను సున్నితంగా తిరస్కరించినట్లు కథనాలొచ్చాయి. %ూ=ఖ% ఈ కలయికను పాత్రను ఇష్టపడ్డారు. కానీ తన అభిమానులు పూర్తి స్థాయి పాత్రలలో మాత్రమే చూడాలని కోరుకోవడంతో ఆ పాత్రను తిరస్కరించాడు. ఆ తర్వాత ఈ ప్రత్యేక పాత్ర కోసం మరో స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్‌ని ఖరారు చేశారు. రణవీర్ ఇంకా ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉందని తెలిసింది. అయితే ఈ చిత్రంలో రజనీకాంత్ స్మగ్లర్ గా, డాన్ గా, ఎస్కేపిస్టుగా నటిస్తున్నారు కాబట్టి, రణవీర్ సింగ్ ఎలాంటి పాత్రలో నటిస్తారు? అన్నదానిపై ఊహాగానాలు సాగుతున్నాయి. అతడు కస్టమ్స్ అధికారిగానో లేదా పవర్ ఫుల్ పోలీస్ అధికారిగానో, ఎన్.ఐ.ఏ ఆఫీసర్ గానో కనిపిస్తాడని ఊహిస్తున్నారు. ఒకవేళ రణవీర్ సింగ్ యాడైతే హిందీ మార్కెట్‌లో తలైవర్171కి కలిసొచ్చే అంశం. సన్ పిక్చర్స్ ఈ ప్రాజెక్ట్‌ను భారీ స్థాయిలో నిర్మిస్తోంది. అనిరుధ్ రవిచందర్ స్వరాలు సమకూరుస్తున్నారు. జైలర్ ని తనదైన బీజీఎంతో ఒక స్థాయిలో నిలబెట్టిన అనిరుధ్ కి రజనీతో వరస అవకాశాలొస్తున్నాయి.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9441626873, 8333857773